నవభూమి
www.navabhoomi.in
5 | హైదరాబాద్ గురువారం 06 । మార్చి 2025

# ప్రజలందరూ తప్పనిసరిగా దోమలు పెరగకుండా చర్యలు తీసుకోవాలి

◆ పారిశుద్ధ్య పరిరక్షణకు అందరూ సహకరించాలి ◆ గొల్లగూడెం పంచాయతీ కార్యదర్శి జాహ్నవి

**(దెందులూరు) ద్వారకాతిరుమల మార్చి 5-నవభూమి:** గ్రామంలో దోమలు పెరగకుండా ఇళ్లలో వాడకం నీరు రోడ్లపైకి రాకుండా ఇంటి చుట్టూ మురుగునీరు నిలువ లేకుండా చూసుకోవాలని పారిశుద్ధ్య పరిరక్షణకు గ్రామస్తులు అందరూ సహాయ సహకారాలు అందించాలని గ్రామస్తులందరి సహాయ సహకారాలతో ద్వారకాతిరుమల మండలం గొల్లగూడెం గ్రామ పంచాయతీని ఉత్తమ పంచాయతీగా చర్చిదిద్దేందుకు కృషి చేద్దామని గొల్లగూడెం గ్రామపంచాయతీ కార్యదర్శి అక్షింతల జాహ్నవి అపర్ణ అన్నారు. బుధవారం ద్వారకాతిరుమల మండలం గొల్లగూడెం గ్రామ సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి జాహ్నవి అపర్ణ మాట్లాడుతూ గ్రామస్తులందరూ పారిశుధ్య పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని ప్రతి ఒక్కరు సమయానికి ప్రభుత్వానికి చెల్లించవలసిన ఇంటి పన్నులు అన్ని పన్నులను చెల్లించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని అన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా శాసనసభ్యులు వారి ఆదేశాలతో ప్రభుత్వ లక్ష్యాలకు అభివృద్ధికి చర్య తీసుకుంటామని జాహ్నవి అపర్ణ అన్నారు.




## చలివేంద్రాన్ని ప్రారంభించిన జడ్పీ చైర్మన్ గిరిజమ్మ



**అనంతపురం మార్చి 05 నవభూమి** రానున్న వేసవి నేపథ్యంలో జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయానికి వచ్చే ప్రజల సౌకర్యార్థం, జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ చలివేంద్రంను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ వేసవిలో కార్యాలయానికి వచ్చే ప్రజలు త్రాగు నీటికి ఇబ్బంది పడకుండా ఉండాలని చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి రామచంద్రా రెడ్డి , ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీ వెంకట సుబ్బయ్య కార్యాలయపరిపాలనాధికారులు , సిబ్బంది పాల్గొన్నారు

## వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌పై ఉప్పలగుప్తం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన జనసేన నాయకులు





**ఉప్పలగుప్తం (నవభూమి)**ఈ నెల జరిగినటువంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు మొదటి రోజులో భాగంగా వైయస్సార్సీపి ఎమ్మెల్యే దువ్వాడ శ్రీనివాస్ పవన్ కళ్యాణ్ పై జనసైనికులు పై చేసిన అనుచితవ్యాఖ్యలను ఖండిస్తూ. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల సంయుక్త కార్యదర్శి చిక్కం భీముడు పిలుపుమేరకు ఉప్పలగుప్తం పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉప్పలగుప్తం ఎంపీటీసీ తాళ్ళ లలిత, గ్రామకమిటి అధ్యక్షులు చిక్కం వెంకటకృష్ణ, జనసేన పార్టీ సీనియర్ నాయకులు,నాగులపల్లి రాజు బిక్కిన ఏసు,ఆకెటి శీను, ఆకేటి వెంకన్న, గనిశెట్టి లలితా శ్రీనివాస్,గొల్లకోటి వెంకటేష్,పినిశెట్టి సురేష్, కోడి శివ, చిక్కం బన్ను కోటూరి వీరాస్వామిసలాది తాతారావు విజ్జు ,నాగులపల్లి పరశురామ్ పులిదండి మధుబాబు, గారపాటి సత్తిరాజు సునీల్ ,ఆదిమూల%శీ% మహేంద్ర, , జనసేననాయకులు జనసైనికులు వీర మహిళలు తదితరులుపాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మని మర్యాదపూర్వకంగా కలిసిన ఎన్టీఆర్



**అమలాపురం. మార్చి5. నవ భూమి:** కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ నీ బిజెపి సీనియర్ నాయకులు నక్క త్రిలోచన్రావు( ఎన్టీఆర్). అమలాపురంలో ఆయన మిత్రుల స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి కోనసీమలో కోకోనట్ పరిశ్రమల అభివృద్ధికి మరియు కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్ పనులు త్వరత గతిన పూర్తి చేసేందుకు కృషి చేయాలని ఆయన కు విన్నవించారు ఆయన సానుకూలంగా స్పందించి త్వరలో కోనసీమలో పాత మిత్రులందరినీ కలిసి ఎన్డీఏ నాయకులతో కోనసీమ ప్రాంత అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని అన్నారు.

## మహిళా దినోత్సవంపై సమావేశం

**అమలాపురం. మార్చి5. నవభూమి:** రాష్ట్రం మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఆ శాఖ ముఖ్య కార్యదర్శి సూర్యకుమారి ఆదేశాల మేరకు ఈనెల 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ మహేష్ కుమార్ గారు ఈ మేరకు బుధవారం కలెక్టరేట్లో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు మహిళా సాధికారత సాధన మహిళ రక్షణ భద్రత సంక్షేమ అంశాలపై కలెక్టర్ అధికారులకు సూచనలు చేశారు.




# భారీ మెజార్టీతో గెలిచిన తెలుగుదేశం కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకు పలువురు నాయకులు శుభాకాంక్షలు

◆ పట్టభద్రుల ఎన్నికల్లో భారీ మెజార్టీ సాధించిన పేరాబత్తుల రాజశేఖరం

◆ ఆడమిల్లి సర్పంచ్ గూడపాటి కేశవరావు శుభాకాంక్షలు



**దెందులూరు మార్చి 5నవభూమి:** తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థిగా పట్టభద్రుల ఎమ్మెల్సీగా భారీ మెజార్టీతో గెలిచిన పేరాబత్తుల రాజశేఖర్ కు శుభాకాంక్షలు తెలియజేయడంతోపాటు మద్దతు పలికిన పట్టభద్రులందరికీ మా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆడమిల్లి గ్రామ సర్పంచ్ గూడపాటి కేశవరావు అన్నారు కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం 77,421 ఓట్లతో (62.59 %) ప్రథమ ప్రాధాన్యతా ఓట్లతో బారీ విజయం సాధించడం తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వ విజయమని ఆడమిల్లి గ్రామ సర్పంచ్ గూడపాటి కేశవరావు అన్నారు ఏలూరు జిల్లా ఏలూరు సర్ సిఆర్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో పూర్తయిన ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు ప్రక్రియ. మొత్తం 8 రౌండ్ ల లెక్కింపు పూర్తి. అయ్యే సమయానికి పోలయిన మొత్తం 2,18,997 ఓట్లలో చెల్లిన ఒట్లు 1,99,208,చెల్లని ఓట్లు 19,789 1,24,702 ఓట్లతో పేరాబత్తుల రాజశేఖరం సాధించగా(62.59 %), 47,221 ఓట్లు దిడ్ల వీర రాఘవులు సాధించారు(22.4 %ఇద్దరికి వోట్ల వ్యత్యాసం 77,421ఎన్నికల అధికారి అయిన పేరాబత్తుల రాజశేఖర్ కు ఏలూరు జిల్లా కలెక్టరు చేతుల మీదుగా గెలుపు పత్రం అందుకున్న కూటమి ఎమ్మెల్సీగా పేరా బత్తుల రాజశేఖరం కు గెలుపుకు సహకరించిన నా దెందులూరు నియోజకవర్గం. చింతలపూడి నియోజకవర్గం తెలుగుదేశం జనసేన భాజపా నాయకులకు ముఖ్యంగా మా ఆడమిల్లి గ్రామ సర్పంచ్ గూడపాటి కేశవరావు పట్టభద్రులందరికి కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలుపుతున్నానని అన్నారు. కూటమి అభ్యర్థి గెలుపు కోసం మమ్మల్ని అందరినీ సమన్వయం చేసుకొని గెలుపుకు పూర్తిస్థాయి సహాయ సహకారాలు అందించిన చింతలపూడి శాసనసభ్యులు సొంగ రోషన్ బాబు కు. దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ గారికి ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ కుమార్ యాదవ్ కు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి. టిడిపి జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులకు మా కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు

### పుట్టపర్తికి హంద్రీనీవా ద్వారా 193 చెరువులకు,2 రిజర్వాయర్లు

# ఎప్పటిలోగా నీళ్లు ఇస్తారు ?

◆ రైతాంగ సమస్యలపై అసెంబ్లీ సమావేశంలో గళం వినిపించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

◆ వాటి పనులు ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?



**అనంతపురం మార్చి 05 నవభూమి** పుట్టపర్తి నియోజకవర్గంలో 6 మండలాల్లో ఉన్న 193 చెరువులు రెండు రిజర్వాయర్లు హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా ఎప్పట్లోగా పనులు పూర్తి చేసి నీరు ఇస్తారు తెలపాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వం ద్వారా అసెంబ్లీలో రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుని ప్రత్యేకంగా కోరారు. ఈ చెరువులు నింపి పుట్టపర్తి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయాలనే ఆలోచనతో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2018 లో రూ. 3 కోట్ల 40 లక్షలతో (డి పీఆర్ )డీటెయిల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్ కోసం నిధులు మంజూరు చేశారని గుర్తు చేశారు. మా నియోజకవర్గంలోని ఈ 193 చెరువులతో పాటు రెండు రిజర్వాయర్లకు నీళ్ళు ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ద్వారా కేటాయించిన బడ్జెట్ ఎంత? ఎప్పటిలోగా పనులు పూర్తి చేస్తారో తెలపాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి బుధవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రశ్నోత్తరాల సమయంలో ప్రభుత్వం ద్వారా రాష్ట్ర సాగునీటి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ని ఈ సందర్భంగా సమాధానం అడిగారు. వీటి పనులకు రైతుల నుంచి ఎంత భూసేకరణ చేశారు రైతులకు చెల్లించిన పరిహారం ఎంత ఇంకా ఎంతమందికి చెల్లించాల్సి ఉంది ?ఆ మిగతా పరిహారం ఎప్పటిలోగా రైతులకు చెల్లిస్తారో ప్రభుత్వం ద్వారా తెలపాలని ఎమ్మెల్యే కోరారు. ముఖ్యంగా ముఖ్య ఉద్దేశం హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా ఈ నాలుగు జిల్లాల్లో ఉన్న సుమారు ఆరు లక్షల ఐదువేల ఎకరాలకు సాగునీరు ,ప్రజలకు త్రాగునీరు అందించే ఉద్దేశంతో చేపట్టిన పథకమని అన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 3లక్షల 25వేల ఎకరాలకు సాగునీరు ,ప్రజలకు త్రాగునీరు అందించే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక గొప్ప ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టి ఆనాడు బాగా వెనుకబడిన కరువు ప్రాంతమైన ఈ పుట్టపర్తి ప్రాంతానికి ఈ హంద్రీ నీవా జలాలను అందించి సస్యశ్యామలం చేయాలనే మంచి ఉద్దేశానికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు కి మా నియోజకవర్గ ప్రజల తరఫున ,నా తరఫున ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. హెచ్ ఎన్ ఎస్ ఎస్ ద్వారా సాగునీరు త్రాగునీరు అందించాలని ఎంతో మంచి ఆలోచనలతో ముందుకు వెళ్తున్న ఈ ప్రభుత్వం ఏమైనా డిస్ట్రిబ్యూటర్ సెక్షన్ ఏర్పాటుకు డిపిఆర్ ప్రాజెక్టు రిపోర్టు తయారు చేశారా? వాటిని ఎప్పటిలోగా పూర్తి చేస్తారో సమగ్రంగా తెలపాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఈ సందర్భంగా కోరారు. అదేవిధంగా హంద్రీనీవా కాలువ చుట్టుపక్కల ప్రాంతాల్లో రైతుల పొలాలు ఉన్నాయని ఈ పొలాలకు రైతుల వెళ్లాలంటే ఐదారు కిలోమీటర్లు, సుదూరం ప్రాంతం ప్రయాణించి వెళ్లాల్సి ఉందని ఈ కాలువలపై బ్రిడ్జి నిర్మాణాలు చేపడితే రైతులకు సౌకర్యవంతంగా ఉంటుందని మంత్రి రామానాయుడు దృష్టికి తీసుకు పోయారు. నియోజకవర్గంలోని హంద్రీనీవా కాలువలపై బ్రిడ్జిలు నిర్మించాలని చాలామంది రైతులు తమ దృష్టికి తీసుకువచ్చారని ఎమ్మెల్యే సభ దృష్టికి వెల్లడించారు. అలాంటి వాటిలో తరుగువాళ్ళపల్లి బుక్కపట్నం మండలం రాజంపల్లి మారాల కొత్తచెరువు మండలం పోతులకుంట మీర్జాపురం పాత దేవరపల్లి పుట్టపర్తి పెద్ద కమ్మవారిపల్లి ప్రాంతాల్లో హంద్రీనీవా కాలువలపై బ్రిడ్జిలు నిర్మించాలని కోరారు. అంతేకాకుండా హంద్రీనీవా ద్వారా చెరువులు నింపడానికి కాలువల్లో స్లుయిజ్ గేట్స్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సభ ద్వారా ప్రత్యేకంగా కోరారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రామానాయుడు స్పందిస్తూ,2019లో టిడిపి అధికారం కోల్పోయి తర్వాత వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రావడం జరిగింది .అయితే వైసిపి ప్రభుత్వ హయాంలో 9. 7. 21న ఈ 193 చెరువులు తోపాటు 2 రిజర్వాయర్లు నింపేందుకు అప్పటి వైసీపీ ప్రభుత్వ పెద్దలు రూ. 864 కోట్లతో పరిపాలన ఆమోదం తీసుకురావడం జరిగింది. ఆ తర్వాత 9 .9 .22న వీటికి అగ్రిమెంటు చేసుకోవడం మూడు సంవత్సరాల కాల పరిమితి కూడా విధించారు .ఎలాంటి పనులు చేయకుండా 3 ఏళ్లు గడువు పెట్టుకున్నారు. వీటికి ఈ 2025 కాలానికి గడువు కూడా ముగియనుంది. ప్రజలను మోసం చేయడానికి ఆనాటి వైసిపి ప్రభుత్వం 193 చెరువులు రెండు రిజర్వాయర్ల నిర్మాణాల పేరుతో డ్రామాలు అడి డబ్బులు దోచుకున్నారు. ఎలాంటి పనులు చేయకుండా కనీసం ఈ 193 చేరులకు ఏ పద్ధతిలో నీళ్లు ఇస్తారో ,కనీసం గ్రావిటీ కెనాల్ స్ట్రక్చర్స్ నిర్మాణం చేయకుండా ఒక ఎకరా భూ సేకరణ లేకుండా ఇలా ఇవేని లేకుండా ఇందులో ఏ ఒక్క పని చేయకుండానే ,కేవలం సిమెంట్ పైపులు మాత్రమే అక్కడికి సరఫరా చేసి ప్రజల్ని మోసం చేస్తూ సుమారు 200 కోట్లు నిధులు డ్రా చేసుకున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు సభ ద్వారా వెల్లడించారు. పుట్టపర్తి నియోజకవర్గం ప్రజల్ని అప్పటి వైసిపి పెద్దలు మోసం చేశారని ప్రత్యేకంగా ప్రస్తావించారు. మా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక కోరిక మేరకు 193 చెరువులు తోపాటు 2 రిజర్వాయర్ల నిర్మాణం పనులకు ప్రభుత్వం తప్పకుండా చర్యలు తీసుకుంటుందని మంత్రి నిమ్మల రామానాయుడు సభ ద్వారా వెల్లడించారు. ఈ చెరువులకు నీరు తీసుకురావాలంటే సుమారు 3800 క్యూసెక్కుల నీరు అవసరమన్నారు. వైసిపి ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా హెచ్ఎంఎస్ పనులు సాగకపోవడం వల్లనే ఈ దుస్థితికి కారణమన్నారు. ముఖ్యంగా హెచ్ ఎం ఎస్ ఎస్ ద్వారా నీటిని తీసుకురావాలి ఉంది. ఆ పనులు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సాగుతున్నాయని మంత్రి తెలిపారు. 2014 నుంచి 19 వరకు టిడిపి హయాంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హయంలోచేపట్టిన అభివృద్ధి పనులు తప్పితే 2019 నుంచి 2024 వరకు వైసిపి ప్రభుత్వం చేసిన పనులు శూన్యమన్నారు. అదేవిధంగా హంద్రీ నీవా కాలువలపై బ్రిడ్జి నిర్మాణానికి మంత్రి సానుకూలత వ్యక్తం చేశారు.

## అవినీతిపై చర్యలు తీసుకోండి..విద్యా వ్యవస్థను కాపాడండి

◆ శాసనమండలిలో గళంవిప్పిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



**నెల్లూరు,మర్చి 5,(నవభూమి)::**విద్యాశాఖలో జరుగుతున్న అవినీతిపై చర్యలు తీసుకొని.. విద్యా వ్యవస్థను కాపాడాలని అమరావతి ఏపీ శాసనమండలి సమావేశాలలో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గళంవిప్పారు. డిఇఓలు టీచర్లను పెడుతున్న ఇబ్బందులు,చేస్తున్న అవినీతి గురించి.. కొన్ని ఆదారాలను ఇవ్వడంతో పాటు విచారణ చేయాలని శాసన మండలిలో ప్రభుత్వానికి ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అమాయక టీచర్లకు,సిబ్బందికి డిఇఓలు చిన్నచిన్న కారణాలతో విపరీతంగా మెమోలు ఇస్తున్నారన్నారు. స్వలాభం కోసం విపరీతంగా వారిని వేదిస్తున్నారని ఆవేదన చెందుతున్నారన్నారు. ఇందులో అనేక మందిని అకారణంగా సస్పెండ్ చేసి ఇబ్బంది పెడుతున్నారన్నారు. ఈ సమాచారన్ని జిల్లాల వారీగా తెప్పించి చర్యలు తీసుకోవలసినదిగా కోరారు. అనేక డిఇఓ,ఎంఇఓ కార్యాలయాల్లో అనధికార వ్యక్తుల ప్రమేయం ఎక్కువ అయి ఉపాధ్యాయులను వేధిస్తున్నారన్నారు. ప్రధానంగా ఎప్పుడూ లేని విధంగా ఇటీవల ఎమ్మెల్యేల యొక్క రాజకీయ పార్టీ ఆఫీసులలోనే డిఇఓ,ఎంఇఓలు సమీక్షా సమావేశలు నిర్వహించి.. రాజకీయ నాయకులు ఇచ్చిన ఆదేశాలను అమలు చేస్తున్నారన్నారు. ప్రజలు, ఉపాధ్యాయులలో తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారని,దీనిపై సరైన విచారణ జరిపించి.. ఆధారాలు తెప్పించాలని కోరారు. ప్రైవేట్ స్కూల్స్ గుర్తింపుతో పాటు తనిఖీలు పేరుతో డిఇఓల అవినీతి పెరిగిపోయింది అని,ప్రైవేట్ స్కూల్స్ ఆవేదన చెందుతున్నారని తెలిపారు. ఈ నాలుగు అంశాల మీద రాష్ట్ర స్థాయిలో ఎంక్వయిరీ చేయించి,సరి అయిన నివేదిక తెప్పించుకొని తప్పు చేసిన వారి మీద చర్యలు తీసుకొని.. విద్యా వ్యవస్థ కాపాడాలని కోరారు.

## సమగ్ర శిక్షణ జేఏసీ ఆధ్వర్యంలో హెచ్‌ఆర్ పాలసీ అమలుకై కమిటీని ఏర్పాటు

**మినిమమ్ ఆఫ్ టైం స్కేల్ అమలు, ఇతర సమ్మె కాలపు ఒప్పందాలను అమలు**



**ఉప్పలగుప్తం (నవభూమి):** డిసెంబర్ 20, 2023 తేదీన సమ్మె ప్రారంభించాం. ప్రభుత్వంతో సమ్మె బప్పందాలు జరిగిన తర్వాత జనవరి 10, 2024 తేదిన సమ్మె విరమించాం. నేటి వరకు ఉద్యోగుల కీలకమైన అంశాలు హెచ్.ఆర్.పాలసీ అమలుకు కమిటీ, మినిమం ఆఫ్ టైం స్కేల్, వేతనాలు పెంపు, ఈపీఎఫ్ అమలు, ప్రభుత్వ ఉద్యోగాలలో వెయిటేజీ, కారుణ్య నియామకాలు, నిర్దిష్టమైన జాబు చార్ట్, పదవి విరమణ వయస్సు 62 ఏళ్లకు పెంపు, గ్రాట్యూటీ అమలు ఇతర ముఖ్య విషయాలు పెండింగ్ లో ఉన్నాయి. వీటి పరిష్కారం కోసం పలుమార్లు వినతి పత్రం ఇచ్చినప్పటికీ ప్రభుత్వం నుండి ఎలాంటి చర్యలు లేవు. నేపథ్యంలో ఉద్యోగం తీవ్రమైన ఆందోళనలో ఉన్నారు. ఈ సమస్యలు పరిష్కారం కోరుతూ మార్చి 5వ తేదీన మరియు మార్చి 6 తేదీన మండల కేంద్రంలో , కేజీబీవీ స్కూల్స్ వద్ద మధ్యాహ్న భోజన విరామ సమయంలో సామూహిక నిరసన తెలియచేస్తున్నాం .ప్రపంచ మహిళ దినోత్సవం సందర్భంగా 8 తేదిన జిల్లా కేంద్రం లో మహిళా ఉద్యోగుల సమస్యలు పై సదస్సు నిర్వహించి, తీర్మానం చేస్తున్నాం. మార్చి 11వ తేదీన విజయవాడ కేంద్రంలో నిరసన దీక్ష చేయలని రాష్ట్ర కమిటి నిర్ణయించింది. పై సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షణ జేఏసీ కమిటీ పాలకవర్గ సభ్యులుఈ కార్యక్రమంలో ఎన్ గంగాధర్ రావు, జనిపల్లి అశోక్ కుమార్, కుంచే సత్తిబాబు, వెంకటేష్, కే వెంకటేశ్వరరావు, పందు మురళి, ఎన్ వెంకట్రావు, అన్నపూర్ జై నాగలక్ష్మి మంగాదేవి ఎన్ బేబీ, నూకల ప్రసాద్, ఎం లవ కుమార్, కడలి శ్రీనివాస్, దుర్గారావు విజయభాస్కర్లలిత, ఆర్ మంగ దుర్గ డి మంగాదేవి తదితరులు పాల్గొన్నారు

## ఎఫ్‌ఎండి గాలి కుంటి వ్యాధి టీకాలు నివారణకు ఉచిత ఇంజక్షన్



**ఉప్పలగుప్తం (నవభూమి)** ఉప్పలగుప్తం పశువర్ధ శాఖ ఆధ్వర్యంలో ఉప్పలగుప్తం గ్రామంలో బుధవారం ఆవులు గేదెలకు గాలి కుంటి వ్యాధి ఇంజక్షన్ ఏడి జి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆవు గేదెలకు ఇంజెక్షన్ వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గోపాల్ మిత్ర కృష్ణ, ఏ హెచ్ ఏ రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## సీఎం చంద్రబాబుకి స్వాగతం పలికిన ఎంపీ వేమిరెడ్డి



**నెల్లూరు,మర్చి 5,(నవభూమి)::** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్దే ధ్యేయంగా కేంద్ర మంత్రులను కలిసేందుకు ఢిల్లీ చేరుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి స్వాగతం పలికారు. బుధవారం ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులోఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంపీ వేమిరెడ్డిని ఆప్యాయంగా పలకరించారు.

## రోడ్డు ప్రమాదంలో టిడిపి సీనియర్ కార్యకర్త నంబూరి రాములు మృతికి సంతాపం



**దెందులూరు మార్చి 5** దెందులూరు మండలం రామారావు గూడెం దళితవాడ( మాలపల్లి) గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త నంబూరి రాములు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం చాలా బాధాకరమని వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ అన్నారు. ఫిబ్రవరి 23వ తేదీన ఒక వివాహానికి కామవరపుకోట వెళ్లి మోటార్ సైకిల్ పై వెనకు వస్తుండగా పంగిడిగూడెం దాటిన తర్వాత మెట్ట పంగిడిగూడెం వద్ద రామారావు గూడెం తన సొంత గ్రామానికి మోటార్ సైకిల్ పై వస్తున్న నంబూరు రాములను ఏలూరు నుండి ద్వారకాతిరుమల వస్తున్న ప్రభుత్వ ఆర్టీసీ బస్సు ఎదురుగా ఢీకొట్టిన ప్రమాదంలో తీవ్ర గాయాల పాలైన నంబూరి రాములు విజయవాడ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మెరుగైన చికిత్స కోసం ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుండగా బుధవారం ఉదయం 5:30 సమయంలో మృతి చెందారు దీంతో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్త నంబురి రాములు పార్థివ దేహాన్ని పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు సందర్శించి తెలుగుదేశం పార్టీ కండువాను పార్టీవ దేహం పై ఉంచి నివాళులర్పించారు



## కొబ్బరితో చేసినచేతికళలు గృహాలంకరణకు ఎంతగానో దోహదపడతాయి

**అమలాపురం. మార్చి 5. నవభూమి ప్రతినిధి.** కొబ్బరి చిప్పలతో తయారు చేసిన. చేతి కళలు గృహాలంకరణకు ఎంతగానో దోహదపడతాయని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం. అమలాపురం స్థానిక మండల సమైక్య కార్యాలయంలో కొబ్బరి ఆధారిత చేతి కళల శిక్షణ కార్యక్రమాన్ని ఆయన సందర్శించి తయారు చేసిన కళాఖండ వస్తువు లను పరిశీలించారు కొబ్బరి చిప్పలను ఉపయోగించి గిన్నెలు, స్పూన్లు, దీపాలు, బొమ్మలు, అలంకరణ వస్తువులు ఇతర గృహోపకరణాలు తయారీ విధానం ప్రాచీన సంస్కృతి సాంప్రదాయా లకు అద్దంపట్టే రీతిలో ఉందన్నారు.కేరళ వంటి ప్రాంతాలలో కొబ్బరి చిప్పలతో చేసిన కళా ఖండాలు చాలా ప్రసిద్ధి చెందాయన్నారు కొబ్బరి కాయలను ఉపయోగించి బొమ్మలు, అలంకరణ వస్తువులు ఇతర కళాఖండాలు వస్తువుల వాడకంపై స్థానిక ప్రజానీకానికి అవగాహన కల్పిస్తూ వాడుకలోనికి తీసుకు రావడం ద్వారా. పర్యావరణహితమైన వస్తువులు వాడకం పై మక్కువను పెంపొందించాలని ఆయన సూచించారు పెళ్ళిళ్ళలో కూడా కొబ్బరి బొండాలను అందంగా అలంకరించి వినియోగిం చడం ప్రస్తుత సాంప్రదా యాలలో ఒక అంశంగా మారిందన్నారు.కొబ్బరితో చేసిన చేతి కళలు చాలా అందం, ప్రత్యేక ఆకర్షణ గా నిలిచాయన్నారు.కొబ్బరితో చేసిన చేతి కళలు గృహాలం కరణకు ఎంతగానో దోహద పడ తాయన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి డాక్టర్ వి శివశంకర్ ప్రసాద్ .డిపిఎం కృష్ణవేణి ప్రసాదు. మాస్టర్ ట్రైనింగ్ తదితరులు పాల్గొన్నారు.

## అండగా ఉంటాం అధైర్య పడొద్దు

### పెద్దకర్మ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మేకపాటి






**ఆత్మకూరు నవభూమి** పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేసి అసువులు బాసిన వారి బాధిత కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందని అధైర్య పడొద్దని ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి తెలిపారు.ఏఎస్ పేట మండలం హసనాపురం వైఎస్సార్సీపీ నాయకులు, రాజవోలు సొసైటి మాజీ చైర్మన్ కల్లూరు ప్రభాకర్ రెడ్డి ఇటీవల మృతి చెందడంతో బుధవారం హసనాపురం గ్రామంలో పెద్దకర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో కలసి హాజరై కల్లూరు ప్రభాకర్ రెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి కుటుంబసభ్యులతో మేకపాటి మాట్లాడి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోయి ళ్ల పద్మజా రెడ్డి తో పాటు నాయకులు పులిమి వెంకట రమేష్ రెడ్డి, అంబవరపు కోటిరెడ్డి కో ఆప్షన్ సభ్యులు సంధాని భాష, సూరా శ్రీనివాసరెడ్డి ,వెంకటేశ్వర్ రెడ్డి, రంగారెడ్డి, మండల బీసీ నాయకులు రమణయ్య,మండలంలోని అన్ని గ్రామాల వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గుడి కంబాలి గ్రామంలో పర్యటించిన సబ్ కలెక్టర్

### రీసర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులని ఆదేశించిన సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్





**కౌతాళం, మార్చి05(నవభూమి):** మండలం రీ సర్వే పైలెట్ ప్రాజెక్టుగా ఎన్నికైన గుడి కంబాలి గ్రామంలో జరుగుతున్న రీసర్వే ప్రక్రియను గ్రామ సచివాలయంలో సంబంధిత అధికారులతో క్షేత్రస్థాయిలో సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ తనిఖీ చేసి సమీక్షించారు. అనంతరం గ్రామంలో ఉన్న ఇసుక రీచ్ లను ఆకస్మికంగా ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు మేరకే ఇసుక పంపిణీ ప్రక్రియ నిర్వహించాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు సబ్ కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రజినీకాంత్ రెడ్డి, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సచివాలయాలను తనిఖీ చేసిన ఎంపీడీవో శైలేంద్ర కుమార్

**నెల్లూరు,మర్చి 5,(నవభూమి)::**నెల్లూరు రూరల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి.శైలేంద్ర కుమార్ వెల్లంటి,సౌత్ మోపూర్,ములుమూడి సచివాలయాలను తనిఖీ చేసినారు.అలాగే వివిధ ప్రభుత్వ సర్వేల పురోగతిపై సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులకు 100 శాతం పురోగతి సాధించుటకు తగు సూచనలు జారీ చేసినారు.



## పీఎం సూర్య ఘర్ అమలును
# వేగవంతం చేయాలి

- పీఎం సూర్య ఘర్ పథకం అమలులో జిల్లాని దేశంలోనే ప్రథమ స్థానంలో నిలపాలి
- జిల్లాలో 45 రోజుల్లోపు కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్
- ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ






**అనంతపురం, మార్చి 05 : నవభూమి** జిల్లాలో పీఎం సూర్య ఘర్ అమలును వేగవంతం చేయాలని, రోజువారిగా పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఆదేశించారు. బుధవారం అనంతపురం నగరంలోని ఏపీఎస్పీడీసీఎల్ కార్యాలయంలో ఉన్న సమావేశ మందిరంలో పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం, పీఎం కుసుమ్, తదితర అంశాలపై ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ, ఈఈలు, డిఈలు, ఏఈలతో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పీఎం సూర్య ఘర్ పథకం కింద 46,782 దరఖాస్తులు రావడం జరగగా, అందులో 2,752 దరఖాస్తులు వెండర్స్ ను ఎంపిక చేసుకోగా, 54 దరఖాస్తుల పరిశీలన పెండింగ్ ఉందని, 308 మందికి సబ్సిడీ జమ కావడం జరిగిందన్నారు. పీఎం సూర్య ఘర్ పథకం కింద జిల్లాలో కేటాయించిన లక్ష్యాన్ని 45 రోజుల్లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందులో నిదానంగా పనిచేయడానికి వీలులేదని, కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా వేగంగా పథకం అమలు చేపట్టాలన్నారు. వెండర్స్ వారిగా రిపోర్ట్ అందించాలని, వెండర్స్ అందరూ వారికి కేటాయించిన లక్ష్యాన్ని తప్పనిసరిగా పూర్తి చేయాలన్నారు. ఈ పథకం అమలులో ప్రతిరోజు పురోగతి రావాలని, రోజువారిగా సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు. ప్రతిరోజు ఒక ఏఈ ఒక దరఖాస్తును పూర్తి చేయాలని, మంజూరైన ప్రాజెక్టులు గ్రౌండ్ కావాలని, ఇళ్లపై సోలార్ ప్యానల్స్ బిగించడం చేయాలన్నారు. సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుకు అవసరమైన పరికరాలను వెండర్స్ సిద్ధంగా పెట్టుకోవాలన్నారు. ప్రతి దరఖాస్తు ఏ స్థాయిలో ఉందో ఆన్లైన్ పోర్టల్ లో కనిపించేలా చూడాలన్నారు. పెండింగ్ దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయించాలన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు లక్ష్యం చేరుకునే విధంగా పనిచేయాలని ఆదేశించారు. ఫీడర్ లెవల్ పోలరైజేషన్ స్కీమ్కు సంబంధించి సబ్ స్టేషన్ పక్కన 50 ఎకరాల భూమి చూపించాల్సి ఉందని, ఇందుకు భూమిని గుర్తించాలని, ప్రభుత్వ భూమి తక్కువగా ఉంటే ప్రైవేట్ భూమిని గుర్తించాలన్నారు. రైతులు ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ కనెక్షన్లు కావాలని అడుగుతున్నారని, రైతులకు ప్రాధాన్యత ప్రకారం గ్రీవెన్స్ లో అర్జీలు ఇచ్చిన వారికి, మొదటిసారి కనెక్షన్ తీసుకుంటున్న వారికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ, ఎల్డిఎం, వెండర్స్, బ్యాంకర్లతో కలిసి వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయాలని, సమస్యలు అందులో ప్రస్తావించాలని, వాటి పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పీఎం సూర్య ఘర్ పథకం అమలులో జిల్లాని భారతదేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపేలా అధికారులు పనిచేయాలన్నారు. ఈ పథకం అమలుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ఎస్సీ, ఎస్టీ దరఖాస్తులను ముందుగా పూర్తి చేయాలన్నారు. ఎన్డీఏ కూటమి ప్రజా ప్రతినిధులతో కలిసి అధికారులు ఈ పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ పథకాలపై అధికారులకు కూడా పూర్తి అవగాహన ఉండాలన్నారు. ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేసి కేటాయించిన లక్ష్యాన్ని చేరుకునేందుకు కృషి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, ఎల్డిఎం నర్సింగరావు, ఈఈలు జెవి.రమేష్, రాజశేఖర్, డిఈలు శ్రీనివాసులు, రవిశంకర్, గురురాజు, ప్రభాకర్ రావు, శ్రీనివాసులు నాయుడు, చంద్రశేఖర్, సాయి శంకర్, వెంకటసుబ్బయ్య, ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్పిఐ (అధావులే) పార్టీ
# బలోపేతానికి కృషి చేయాలి

- ఆర్పిఐ పార్టీ నెల్లూరు జిల్లా ఇంచార్జ్ గా మిరియాల వెంకటరమణయ్య
- ఆర్పిఐ పార్టీ జాతీయ కార్యదర్శి పెరం శివ నాగేశ్వరరావు గౌడ్
- ఆర్పిఐ పార్టీ నెల్లూరు జిల్లా కార్యవర్గ సమావేశం









**నెల్లూరు,మార్చి 5,(నవభూమి)::**రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అధావులే) పార్టీని గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అధావులే) పార్టీ జాతీయ కార్యదర్శి పేరం శివ నాగేశ్వరరావు గౌడ్ పేర్కొన్నారు.రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అధావులే) పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా కార్యవర్గ సమావేశాన్ని నెల్లూరు నగరంలోని అంబేద్కర్ భవనంలో నిర్వహించారు.ఈ కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథులుగా రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అధావులే) పార్టీ జాతీయ కార్యదర్శి పేరం శివ నాగేశ్వరరావు గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాంశెట్టి రమేష్ కుమార్, సాంస్కృతిక విభాగం రాష్ట్ర సెక్రెటరీ మంద వెంకట్రావులు పాల్గొని.. ఉమ్మడి నెల్లూరు జిల్లా రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అధావులే) పార్టీలో నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు.రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అధావులే) పార్టీ భాగం రాష్ట్ర చైర్మన్, నెల్లూరు జిల్లా ఇంచార్జ్ గా మిరియాల వెంకట రమణయ్య,జిల్లా మహిళా అధ్యక్షురాలుగా తుమ్మతాటి జ్యోతి,సెక్రటరీగా ప్రమీల,కల్చరల్ విభాగం అధ్యక్షులుగా కస్తూరి రమణ శ్రీ,జిల్లా కార్యదర్శిగా ఈదురు మనోహర్, జాయింట్ సెక్రటరీలుగా తలారి నారాయణ,రాజా, తిరుపతి జిల్లా కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులుగా దార్ల వెంకటయ్యలను ఏకగ్రీవంగా ఎనుకున్నారు.నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులందరికీ పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అధావులే) పార్టీ జాతీయ కార్యదర్శి పేరం శివ నాగేశ్వరరావు గౌడ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అధావులే) పార్టీని గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు బలోపేతం చేయడానికి అన్ని జిల్లాల్లో కార్యవర్గ సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు.అందులో భాగంగా నెల్లూరు జిల్లాకు వచ్చి రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అధావులే) పార్టీలో నూతన కార్యవర్గ సభ్యులను నియమించడం జరిగిందన్నారు. పార్టీలో చేరిన నూతన కార్యవర్గ సభ్యులందరూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.నేడు అగ్రవర్ణాల పార్టీలు దళితులను ఓటు బ్యాంక్ గా వాడుకుంటూ వదిలేస్తున్నారన్నారు.రాజ్యాధికారం ద్వారానే అభివృద్ధి చెందుతామన్నారు.కేంద్రంలో ఆర్ పి ఐ పార్టీ నుండి రామదాస్ అధావులే కేంద్ర మంత్రిగా పనిచేస్తున్నారని.. బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అధావులే) పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మణికేశ్వరంలో మల్లేశ్వర స్వామీ హుండీ ఆదాయం లెక్కింపు

**మణికేశ్వరం, మార్చి 5 (నవభూమి)** అద్దంకి మండలం మణికేశ్వరం గ్రామంలోని ఉన్న శ్రీ భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి ఆలయ హుండీ కానుకలకు బుధవారం సిబ్బంది లెక్కింపు నిర్వహించారు. మార్చి 2024 నుండి ఈ ఏడాది మార్చి 05వరకు సంబంధించి లెక్కింపు జరిగింది. మొత్తం ఆదాయం రూ.1,31,828/- వచ్చాయని దేవాదాయశాఖ ఇనిస్పెక్టర్ యం. వెంకటేశ్వరరావు ఆలయ ఈవో గుంటుపల్లి వాసు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు నేత షేక్ కరిముల్లా, లగ్గిశెట్టి అంజయ్య, అర్చకులు లక్ష్మీనారాయణ, అటెండర్ రామయ్య పాల్గొన్నారు.



## విద్యార్థులు తల్లిదండ్రులు ప్రతిభ సాయి కాలేజీలను సద్వినియోగం చేసుకోండి

### తక్కువ ఖర్చుతో నాణ్యమైన అత్యంత టెక్నాలజీతో విద్య అందించడమే మా ప్రతిభ .సాయి కాలేజీల ప్రత్యేకత



**దెందులూరు మార్చి 5-నవభూమి:** నాణ్యమైన విద్య క్రమశిక్షణ తక్కువ ఖర్చుతో అత్యంత నాణ్యమైన నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులచే శిక్షణ ఇస్తూ విద్యకు విద్య అభివృద్ధికి అధిక ప్రాధాన్యతిస్తూ ధర్మాజీగూడెం శివారు ప్రాంతాల్లో విశాలమైన ప్రాంగణంలో అత్యంత టెక్నాలజీతో నాణ్యమైన విద్యను అతి తక్కువ ధరకే అందిస్తూ విద్యను వ్యాపారంలా కాకుండా విద్యాభివృద్ధికి విద్యారంగా అభివృద్ధికి కృషి చేస్తున్నామని ధర్మాజీగూడెం ప్రతిభ మరియు సాయి కాలేజీ సంస్థల అధినేత అధినేత్రి కోసూరి సుజాత కుమారి అన్నారు. విద్యారంగం తో పాటు విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుకు వెళ్లే విధంగా మారుతున్న కాలానికి అనుగుణంగా నాణ్యమైన విద్యను అందిస్తూ మంచి ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడం జరుగుతుందని ధర్మాజీ గూడెం కు చెందిన ప్రతిభ కాలేజీ, సాయి కాలేజీ అధినేత కోసూరి సుజాత కుమారి అన్నారు. సోమవారం ప్రతిభ సాయి కాలేజీ లో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో ముందుకు దూసుకుపోవాలని ఆమె ఆకాంక్షించారు. ఉత్తమ అధ్యాపకులచే నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా మా కళాశాల పనిచేస్తుందని ,సువిశాల వాతావరణం లో అత్యున్నతమైన హంగులతో కళాశాల రూపొందించబడినదిని, ధర్మాజీ గూడెం పరిసరాల ప్రాంతాల విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పేద మధ్యతరగతి వారు సైతం తమ కాలేజీలో చదివే విధంగా బోధన అందిస్తున్నామని అన్నారు ఈ కాలేజీని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వమ్మలిలో భారీ ఆస్తి నష్టం మిగిల్చిన అగ్ని ప్రమాదం



**మాడుగుల మార్చి 5 నవభూమి** : మండలం లోని వమ్మలి గ్రామం లో మంగళవారం అర్ధరాత్రి అగ్ని ప్రమాదం సంభవించింది.ఈ అగ్ని ప్రమాదం లో భారీ ఆస్తి నష్టం జరిగింది.గ్రామానికి చెందిన ఉగ్గిన లక్ష్మయ్యకు చెందిన పశువుల పాక మంటల్లో దగ్ధమయ్యింది.గుర్తు తెలియని వ్యక్తులు అర్ధ రాత్రి నిప్పు పెట్టి ఉంటారని ఆయన భావిస్తున్నారు.పశువుల పాక లో రెండు పశువులు తీవ్రంగా గాయ పడ్డాయని , పక్కనే ఉంటున్న లక్ష్మయ్య ఇల్లు కూడా దగ్ధ మయ్యిందని ఆయన చెప్పారు.అలాగే లక్షా యాభై వేలు రూపాయలు ఆస్తి నష్టం జరిగి ఉండవచ్చు అని వారు బుధవారం అంచనా వేశారు.



## మహిళా దినోత్సవం ఏర్పాట్లపై అనుబంధ శాఖలతో ప్రత్యేక సమావేశం

### జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



**బాపట్ల – నవభూమి:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని బాపట జిల్లాలో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. మహిళా దినోత్సవం ఏర్పాట్లపై అనుబంధ శాఖల జిల్లా అధికారులతో బుధవారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు.మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా ఉద్యోగులకు ముందస్తుగా క్రీడా పోటీలు నిర్వహించాలని కలెక్టర్ చెప్పారు. విజేతలైన వారికి బహుమతులు ప్రదానం చేయాలన్నారు. జిల్లాస్థాయిలో వేడుకలు వైభవంగా నిర్వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మహిళ దినోత్సవానికి ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలన్నారు. విభిన్న రంగాలలో అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్న మహిళలను గుర్తించి పురస్కరించాలన్నారు. మహిళల అభ్యున్నతికి రుణాల పంపిణీ ప్రక్రియ చేపట్టాలన్నారు. డి ఆర్ డి ఏ, మెప్మా పరిధిలోని పొదుపు సంఘాలకు విరివిగా రుణాలు ఇవ్వాలన్నారు. మహిళలు ఆర్థిక ఎదుగుదలకు చేయూత నివ్వాలన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు నిర్వహిస్తున్న మహిళలను గుర్తించి, అలాంటి వారిని ప్రోత్సహిస్తూ బహుమతులు ఇవ్వాలన్నారు. వేడుకల కార్యక్రమాలకు హాజరయ్యే మహిళలందరికీ తాగునీరు, అల్పాహారం ఏర్పాటు చేయాలన్నారు. ఎలాంటి సమస్యలు ఉత్పన్నం గాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులకు కేటాయించిన బాధ్యతలు సమర్థంగా నిర్వర్తించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పి విఠలేశ్వర్, డి ఆర్ డి ఏ పి డి పద్మ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, మోడల్ అధికారి నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# ఎంఎస్ఎంఈ పార్కులకు భూమి కేటాయింపు చేపట్టాలి

◆ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్

**అనంతపురం, మార్చి 05 నవభూమి** ఎంఎస్ఎంఈ పార్కులకు భూమి కేటాయింపు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి రెవెన్యూ సెక్టార్, తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ, జిల్లా రిజిస్ట్రార్, తహసీల్దార్ లు, మండల సర్వేయర్లు, ఆర్ఎస్డీటీలు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఇందుకు సంబంధించి భూమి కేటాయింపు పనులను వేగవంతం చేయాలన్నారు. ఎలాంటి పెండింగ్ లేకుండా భూ కేటాయింపు చేపట్టాలన్నారు. ఇందులో భాగంగా పిజిఆర్ఎస్, ఈసేవ, ఆధార్ సీడింగ్, అడంగల్ కరెక్షన్స్, మ్యూటేషన్, ల్యాండ్, తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. అంతకుముందు జి.ఎస్.డబ్ల్యు.ఎస్ అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష చేపట్టారు. సచివాలయ ఉద్యోగుల బయోమెట్రిక్ అటెండెన్స్ పూర్తిగా నమోదు చేయాలన్నారు. జిల్లాలో ఎంఎస్ఎంఈ సర్వే ప్రక్రియను సకాలంలో వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.లిఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ కోఆపరేటివ్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరి దేవి, ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, ఏపీఐఐసీ జెడ్ఎం సోనీ, సర్వే ఏడి రూప్ల నాయక్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, ఆయా శాఖల అధికారులు,పాల్గొన్నారు.



## విద్యుత్ ప్రభల నిర్వాహకులు అనుమతి తీసుకోవాలి:సిఐ ఏ.సుబ్బరాజు



**అద్దంకి, మార్చి 5 (నవభూమి)** సింగరకొండ 70 వ వార్షిక తిరునాళ్ళ మహెూత్సవం సందర్భంగా విద్యుత్ ప్రభల నిర్వాహకులు పోలీస్ శాఖ నుంచి అనుమతులు తీసుకోవాలని సిఐ ఏ.సుబ్బరాజు సూచించారు. పది మంది తక్కువ కాకుండా విద్యుత్ ప్రభల నిర్వాహకులు కమిటీ గా ఏర్పడాలి. పోలీస్ నిబంధనలు పాటించాలి. అసభ్యకర మాటలు, రెచ్చగొట్టే ప్రసంగాలు తిరునాళ్ళ లో చెయ్యరాదు. నిబంధనలు అతిక్రమించిన వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాము. 6 వ తేదీ లోపు విద్యుత్ ప్రభల నిర్వాహకులు పోలీస్ వారి అనుమతి తీసుకోవాలి.

## వ్యవసాయ సహకార సంఘాల ద్వారా వాణిజ్య వ్యాపార లావాదేవీలు నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి



**బాపట్ల – నవభూమి** జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా వాణిజ్య వ్యాపార లావాదేవీలు నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లో జిల్లా స్థాయి కోపరేటివ్ డెవలప్మెంట్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో డిస్ట్రిక్ట్ కోపరేటివ్ డెవలప్మెంట్ కమిటీల ద్వారా వాణిజ్య కార్యకలాపాలు చేపట్టడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను బలోపేతం చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. జిల్లాలో డిస్ట్రిక్ట్ కో ఆపరేటివ్ డెవలప్మెంట్ కమిటీల ద్వారా వాణిజ్య కార్య కలాపాలు నిర్వహించ డానికి అవసరమైన అనుమతులను సంబంధిత శాఖల ద్వారా తీసుకోవాలని ఆయన చెప్పారు. డిస్ట్రిక్ కో ఆపరేటివ్ డెవలప్మెంట్ కమిటీల ద్వారా మల్టీపర్పస్ గోడౌన్ లను నిర్మించ డానికి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అలాగే పెట్రోల్ బంకులు, ఫెర్టిలైజర్స్ షాపులు, జనరిక్ మందుల షాపులు నిర్వహించ డానికి చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. డిస్ట్రిక్ కో పరేటివ్ డెవలప్మెంట్ కమిటీల ద్వారా ధాన్యం సేకరణ కేంద్రాలు, వే బ్రిడ్జి లనుఏర్పాటు చేయాలని ఆయన అధికారులకు చెప్పారు. జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో రికార్డుల కంప్యూట రీకరణ పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి సిహెచ్.శ్యాంసన్ , వ్యవసాయ శాఖ జెడి రామకృష్ణ, పశుసంవ ర్ధకశాఖ జెడి వేణుగోపాల్, గుంటూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ సి.ఇ.ఓ ఫణి కుమార్, ప్రకాశం జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ సి.ఇ. ఓ బిందు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్‌ను కలిసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



**అనంతపురం మార్చి 05 నవభూమి** ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌ని బుధవారం ఉండవల్లిలోని వారినివాసంలో మర్యాదపూర్వకంగా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి పలు అంశాలపై మంత్రితో చర్చించారు. సానుకూలంగా స్పందించిన లోకేష్ సమస్యల పరిష్కారానికి తప్పక కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## జల జీవన్ మిషన్ ద్వారా కోటి 16 లక్షల రూపాయలు మంజూరు



**మాడుగుల మార్చి 5 నవభూమి :** మండలం లోని పలు గ్రామాలకు తాగు నీటీ సౌకర్యం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న జల జీవన్ మిషన్ ద్వారా కోటి 16 లక్షల రూపాయలు మంజూరు అయినట్లు మాడుగుల నియోజక వర్గం ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి బుధవారం తెలిపారు. ఈ జల జీవన్ మిషన్ ద్వారా జేడి పేట గ్రామానికి 58 లక్షల రూపాయలు , పోతనపూడి గ్రామానికి 28 లక్షల రూపాయలు , సాగరం గ్రామానికి 30 లక్షల రూపాయలు మంజూరు అయినట్లు ఆయన తెలిపారు. అలాగే వీటికి సంబంధించిన పనులు త్వరలోనే ప్రారంభిస్తామని ఆయన తెలిపారు.

### చలో ఏలూరు "దళిత సేన" రాష్ట్ర మహాధర్నాని

# విజయవంతం చేయాలి

◆ పశ్చిమగోదావరి జిల్లా దళిత సేన కార్యకర్తల విస్తృత సమావేశం పశ్చిమగోదావరి జిల్లా

◆ దళితసేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవి ప్రకాష్ పిలుపు



**దెందులూరు మార్చి 5 నవభూమి:** తాడేపల్లిగూడెం మండలం చిన్న తాడేపల్లి లో దళిత సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాకర్లమూడి వెంకటరావు జిల్లా అధ్యక్షులు చిలి మోహనరావు అధ్యక్షతన జరిగింది సమావేశంలో దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జివరపు రవి మాట్లాడుతూ రాష్ట్రంలో నీ 1) డప్పు కళాకారులు, చర్మకారులు అర్హులైన వారికి పెన్షన్ మంజూరు చేయాలి 2) డప్పు కళాకారులు చర్మకారులు యొక్క పెన్షన్ 6000/రూ లకు పెంచాలని వీరికి ప్రత్యేక హెల్త్ కార్డులను మంజూరు చేయాలని 3) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లెదర్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (లీడ్ క్యాప్) ద్వారా డప్పు కళాకారులకు చర్మకారులకు సబ్సిడీ రుణాలను మంజూరు చేయాలని మరియు లీడ్ క్యాప్ నీ ప్రక్షాళన చేయాలని మరియు లీడ్ క్యాప్ కు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని 4)పూర్వం నుండి నేటి వరకు సాగు చేసుకునే సాగు భూములైన బండి దారి భూములు గయ్యాలి భూములు మెట్ట భూములు అటవీ భూములకు సాగు పట్టాలు మంజూరు చేయాలని అందుకు పంచాయతీ తీర్మానం తో సంబంధం లేకుండా నిజమైన భూమి సాగుదారులకు సాగు పట్టాలు మంజూరు చేయాలని 5) %ాజ, ాు% అట్రాసిటీ చట్టాన్ని పరిరక్షించాలని పైన తెలిపిన న్యాయమైన డిమాండ్లుపరిష్కరించుటకు రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు పరిష్కరించాలని చలో ఏలూరు దళిత సేన రాష్ట్ర మహా ధర్నా కార్యక్రమాన్ని ది 05-05-2025 తేదీన ఉదయం 10 గంటలకు ఏలూరు జిల్లా కలెక్టరేట్ వద్ద నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండి దళిత సేన డప్పు కళాకారులు చర్మకారులు భారీ సంఖ్యలో హాజరవుతారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో దళిత సేన రాష్ట్ర కార్యదర్శి షేక్ సయ్యద్ బాజీ తాడేపల్లిగూడెం నియోజకవర్గం అధ్యక్షులు దూలపల్లి సత్తయ్య తాడేపల్లిగూడెం మండల అధ్యక్షులు ఖిలాడీ రవి తాడేపల్లిగూడెం మండల యూత్ అధ్యక్షులు రాజేందర్ మొదలగు నాయకులు పాల్గొన్నారు

### ప్రభుత్వ డిగ్రీ,ఇంజనీరింగ్ కళాశాలలు ఏర్పాటు చేస్తే..

# విద్యార్థులకు ఎంతో ఉపయోగం

◆ శాసనసభలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

◆ సానుకూలంగా స్పందించిన మంత్రి నారా లోకేష్

◆ నూతన కళాశాలల ఏర్పాటుకు కృషి చేస్తామని వెల్లడి



**నెల్లూరు,మార్చి 5,(నవభూమి):**:గత ప్రభుత్వ అనాలోచితంగా తీసుకొచ్చిన జీవో -42 కారణంగా నెల్లూరు జిల్లాలో దశాబ్దాల చరిత్ర కలిగిన ఎన్నో ఎయిడెడ్ కళాశాలలు మూతపడ్డాయని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి శాసనసభలో జిల్లాలోని పలు విద్యా సంబంధ సమస్యలను ప్రస్తావించారు.నెల్లూరు జిల్లా కేంద్రంలో మహిళా డిగ్రీ కళాశాల మాత్రమే ఉందని,పురుషుల డిగ్రీ కళాశాల లేకపోవడంతో ప్రైవేట్ విద్యా సంస్థల్లో చదవడం పేద విద్యార్థులకు భారంగా మారిందన్నారు.చాలా డిగ్రీ కళాశాలలో హిస్టరీ, ఎకనామిక్, కామర్స్ లాంటి ఆర్ట్స్ విభాగాలు లేకపోవడంతో గ్రూప్-1 లాంటి పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు సమస్యగా ఉందని ఆమె సభ దృష్టికి తెచ్చారు.జిల్లాలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల లేదని,విక్రమ సింహపురి యూనివర్సిటీలో ఇంజనీరింగ్,ఫార్మా కళాశాలలకు అనుమతులు వచ్చినా గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఏర్పాటు కాలేదన్నారు. విక్రమ సింహపురి యూనివర్సిటీలో ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలలను ఏర్పాటు చేసి జిల్లాలో ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని ఆమె విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ గారిని కోరారు. టీచింగ్, నాన్ టీచింగ్ విభాగాలలో ఖాళీలను భర్తీ చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.దాదాపు 2 వేల మంది విద్యార్థులు విద్యనభ్యసించే విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో తాగునీటి సమస్యను పరిష్కరించడంతో పాటు ఒక హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఆమె అభ్యర్థించారు.ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి విజ్ఞప్తులకు రాష్ట్ర విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ సమాధాన మిచ్చారు.త్వరలోనే ఉన్నత విద్యా రంగంలో సమూల మార్పులు చేసి సంస్కరణలు తీసుకొస్తామన్నారు.చాలా చోట్ల ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్లు తక్కువగా ఉన్నాయని, ప్రభుత్వ కళాశాలలను ఇండస్ట్రీలలో అనుసంధానం చేసి కొత్త కళాశాలల ఏర్పాటుతో పాటు అడ్మిషన్లు పెంచే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు.మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు సైతం ఎయిడెడ్ కళాశాల నుంచే గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారని గుర్తు చేశారు.గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన ఎయిడెడ్ వ్యవస్థకు పూర్వ వైభవం తీసుకువస్తామన్నారు.విక్రమ సింహపురి యూనివర్సిటీలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు టీచింగ్,నాన్ టీచింగ్ సిబ్బంది నియామకాలను చేస్తామని హామీ ఇచ్చారు.

# పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపండి

◆ మరుగుదొడ్ల ఉపయోగంలోకి తీసుకురండి

◆ అత్యవసర మందులుకు ప్రాధాన్యత ఇవ్వండి

◆ వైద్యులకు సూచించిన ఎంపీపీ, ఎంపీడీవో

◆ ఏఎస్పేట, చిరమన, పీహెచ్సీల డెవలప్మెంట్ మీటింగ్





**ఆత్మకూరు నవభూమి** ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు అప్రమత్తంగా ఉండి రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్య సేవలు అందించాలని కనీస వసతులు కల్పించాలని ఎంపీపీ పద్మజా రెడ్డి ఎంపీడీవో ప్రసన్న కుమారి వైద్యులకు సూచించారు. బుధవారం ఏఎస్పేట చిరమన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అభివృద్ధి సమావేశం నిర్వహించారు. ఎంపీపీ పద్మజా రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. తీర్మానాలు చేశారు. వైద్యశాలలో తక్షణం అవసరమైన వివిధ పరికరాలు కొనుగోలుకు నిర్ణయించారు. రోగులకు అవసరమైన మందులు ఏర్పాటు చేయాలని ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఏ ఎస్ పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యశాలకు వచ్చే రోగులకు లెట్రిన్ బాత్రూం సౌకర్యం లేకపోవడం పై చర్చించారు. వెంటనే మరమ్మత్తులు చేయించాలని సూచించారు. అదేవిధంగా విద్యుత్ లైటింగ్ సౌకర్యం లేక రాత్రులందు విష పురుగులు వస్తున్నాయని అందువల్ల మెయిన్ రోడ్డు వరకు లైటింగ్ వేయించాలని వైద్యులు కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ వెంకటేశ్వర్లు, వైద్యులు సురేష్ బాబు, మంజులమ్మ, జ్యోతి రాణి, పిహెచ్ఎన్ సరోజనమ్మ, హెచ్ ఈ ఓ చిన్నయ్య, స్టాఫ్ నర్సులు పద్మ ,లక్ష్మీ ,సిబ్బంది పాల్గొన్నారు.

# ఉరుకుంద ఈరన్న స్వామివారి హుండీ లెక్కింపు

**కౌతాళం, మార్చి05(నవభూమి):** మండలంలోని ఉరుకుంద ఈరన్న స్వామివారి హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని దేవస్థానం డిప్యూటీ కమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి మేడేపల్లి విజయరాజు ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా దేవస్థానం డిప్యూటీ కమీషనర్ మాట్లాడుతూ రోజుల కలెక్షన్ రూ.90,16,666 ఆదాయం వచ్చిందన్నారు. బంగారం 13 గ్రాములు, సిల్వర్ 11కేజీల 20 గ్రాములు వచ్చిందన్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హుండీ పర్యవేక్షణ అధికారి శ్రీ ఎస్ .వెంకటేష్, ఇన్ స్పెక్టర్ ఆదోని, దేవస్థాన పర్యవేక్షకులు, అర్చకులు మరియు ఇతర సిబ్బంది, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్, ఉరుకుంద సిబ్బంది, శ్రీ భ్రమరాంబ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.



## పాఠశాల బాలికలకు పెయింటింగ్ పోటీలు నిర్వహించిన ఎస్సై మహమ్మద్ రఫీ





**మేదరమెట్ల, మార్చి 5 (నవభూమి)** మేదరమెట్ల పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక కళ్యాణమండపం నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవ కార్యక్రమాలలో భాగంగా ఆయా పాఠశాలలకు చెందిన విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను ఎస్సై మహమ్మద్ రఫీ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా దినోత్సవం నాడు పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేయడం జరుగుతుందని చెప్పారు. విద్య మహిళలకు మూడోవ నేత్రం లాంటిదని విద్యుత్ తోనే ఉన్నత స్థాయికి ఎదుగుతామని ఎస్సై మహమ్మద్ రఫీ పేర్కొన్నారు. సమాజంలో స్త్రీల కంటూ ప్రత్యేక స్థానం ఉందని దానిని ప్రతి ఒక్కరు గౌరవించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయ సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


## ఆర్డోవో గ్లోరియాకు కలెక్టర్ అభినందన





**బాపట్ల – నవభూమి:** బాపట్ల ఆర్డీవో గ్లోరియా రెడ్‌క్రాస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో 24 మంది ప్యాట్రన్ సభ్యులను చేర్పించి జిల్లా స్థాయి ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి ఆర్డీవో గ్లోరియాను బుధవారం కలెక్టర్ చాంబర్‌లో అభినందించారు. రూ. 6,02,400 లక్షల నగదును కలెక్టర్ చేతుల మీదగా రెడ్ క్రాస్ చైర్మన్ నారాయణ భట్టుకు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి టి.ప్రసాద రెడ్డి తదితరులున్నారు.

## పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయండి : ఎమ్మెల్యే వేగేశన



**బాపట్ల – నవభూమి :** బాపట్లలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రస్తావించారు. జీరో సెషన్‌లో వేగేశన మాట్లాడుతూ క్లీన్ అండ్ శాండీ బీచ్ బాపట్ల సూర్యలంక బీచ్‌గా పేరుందని అభివృద్ధి చేస్తే ఆదాయం పెరుగుతుందన్నారు. బాపట్ల నుంచి బ్యాక్ వాటర్ రివర్ మ్యాన్ గ్రూ ట్రీ ద్వారా నిజాంపట్నం వరకు 18 కిలోమీటర్లు 8 నుంచి 10 వేల అడుగులు లోతున్న కాలువలు ఉన్నాయని 100 మీటర్స్ వెడల్పుతో అదే సీమౌత్తులో కలిసే చోట్కైతే 200 మీటర్లు వెడల్పుతో సరదాగా సి%-%ప్లెయిన్ కూడా ఆహ్లాదకరంగా ఉంటుందన్నారు. చీరాల బాపట్ల మధ్య రాజదండు రోడ్డు అని బ్రిటిష్ కాలం నుండి 80 అడుగుల రోడ్డు ఉందని సూర్యలంక ఎయిర్ ఫోర్స్ రోడ్డు చీరాల ఓడరేవు వరకు కలిపితే 12 కిలోమీటర్స్ స్ట్రెచ్‌లో సుమారుగా ఒక 10 నుంచి 123 స్టార్ , 4 స్టార్, 5 స్టార్ హెూటల్స్ వచ్చే అవకాశం ఉందన్నారు. ఒక్క హెూటల్ మీద సంవత్సరానికి 18 శాతం జీఎస్టీ రూపంలో సుమారుగా రూ.3 కోట్లు వచ్చే అవకాశం ఉందన్నారు. సంవత్సరానికి ప్రభుత్వానికి 100 కోట్లు వచ్చే అవకాశం ఉందన్నారు. సూర్యలంక బీచ్ రూ.90 కోట్లు నిధులు కేటాయించబోతున్నారని తెలిసిందన్నారు. సూర్యలంక బీచ్ ఎదురుగా సుమారుగా 26 ఎకరాల పంచాయతీరాజ్ భూమి ఉందని టూరిజం కింద మార్చమని అడిగామన్నారు.



# పేరాబత్తులకే.. పట్టాభిషేకం!

**ఏలూరు– నవభూమి:** ఉభయగోదావరి పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గంలో తొలిసారిగా తెలుగు దేశం పతాక రెపరెపలాడింది. ఆ పార్టీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం భారీ ఆధిక్యతతో గెలుపొందారు. సుమారు 30 గంటలకుపైగా సాగిన ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు ప్రక్రియ సోమవారం ప్రారం భమై మంగళవారం మధ్యాహ్నం నాటికి ముగిసింది. ఓట్ల లెక్కింపులో మొదటి రౌండ్ నుంచి తెలుగుదేశం అభ్యర్థి ఆధిక్యతతో దూసుకుపోయారు. ఎక్కడా వెనుతిరిగి చూడ లేదు. రౌండ్ రౌండ్‌కి 15 వేలకు తగ్గకుండా ఓట్లు సాధించడం, తన సమీప పీడీఎఫ్ అభ్యర్థి దిడ్ల వీరరాఘవులుపై ఆధిక్యత ప్రద ర్శిస్తూ వచ్చారు. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల్లో పట్టభ ద్రులు తెలుగుదేశం వైపు మొగ్గారు. రాజశేఖరానికి భారీ మెజార్టీ అం దించారు. ప్రాధాన్యత క్రమంలో టీడీపీ అభ్యర్థి అలవోకగా విజ యం సాధించారు. చెల్లిన లక్షా 99 వేల 208 ఓట్లలో రాజశేఖరా నికి లక్షా 24 వేల 702 ఓట్లు లభించాయి. మొత్తం చెల్లుబాటు అయిన ఓట్లలో 62.5 శాతం ఓట్లు టీడీపీ అభ్యర్థికే దక్కినట్ట య్యింది. టీడీపీ అభ్యర్థి రాజశేఖరానికి 77 వేల 421 ఓట్ల ఆధిక్యత లభించింది. మొత్తం ఎనిమిది రౌండ్లలో ఏ ఒక్క రౌండ్‌లోను మిగి లిన అభ్యర్థులు రాజశేఖరంను దాటలేకపోయారు. దీనికి తోడు పట్టభద్రుల నియోజకవర్గంలో టీడీపీ పక్షాన గెలిచిన ఏకైక అభ్యర్థి కూడా పేరాబత్తుల.

## పాఠశాల, కళాశాలల విద్యార్థులకు పెయింటింగ్ పోటీలు








**బాపట్ల – నవభూమి:** అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు మహిళా సాధికారత వారోత్సవాలు జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా 5 వరోజు బుధవారం జిల్లా పోలీస్ అధికారులు వారి పరిధిలలోని పాఠశాల, కళాశాలల విద్యార్థులకు పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని పాఠశాల, కళాశాలలో "లింగ సమానత్వం" అను అంశం పై పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని, తమ సృజనాత్మకతతో సమానత్వాన్ని ప్రతిబింబించే చిత్రాలను గీయడం జరిగింది. మహిళా పురుష సమానత్వంపై విద్యార్థుల అవగాహన పెంచేలా ఈ పోటీలు ఉపయుక్తంగా నిలిచాయి. విద్యార్థులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ ప్రాముఖ్యతను వివరించి, సమాజంలో మహిళల పాత్ర, రక్షణ, హక్కుల గురించి అవగాహన కల్పించడమే ఈ పోటీల ముఖ్య ఉద్దేశ్యము. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు బహుమతులు అందజేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా అధికారులు, పోలీస్ శాఖ మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఎల్లవేళలా పోలీస్ సిబ్బంది సహాయం, సహకారాలు ఉంటాయని, మహిళలు/చిన్నారులకు అత్యవసర సమయంలో సహాయం కొరకు హెల్ప్‌లైన్ నెంబర్లు చైల్డ్ హెల్ప్ లైన్:1098, ఉమెన్ హెల్ప్ లైన్:181, పోలీస్ హెల్ప్ లైన్:100 / 112, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్:1930 లకు కాల్ చేసి పోలీసులు సహాయం పొందాలన్నారు.

## కిక్ బాక్సింగ్ విజేతలకు కలెక్టర్ అభినందన



**ద్రాక్షారామ, – నవభూమి:** న్యూఢిల్లీలో జరిగిన ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్‌లో బంగారు పతకం సాధించిన రామచంద్రపురానికి చెందిన కారుమూరి శ్రీలేఖ, సిల్వర్ పతకం సాధించిన అల్లం శ్రీకార్తీక్‌ను జిల్లా కలెక్టర్ రావిరాల మహేష్‌కుమార్ మంగళ వారం అభినందించారు. కార్యక్రమంలో మాస్టర్ బి.కె.రత్నం పాల్గొన్నారు.

## చిరు ధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

**రాయవరం, – నవభూమి:** అన్నానికి బదులుగా చిరు ధాన్యాలను ఆహార ంగా తీసుకోవడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ఐసీడీఎస్ రాయవరం ప్రాజెక్టు సూపర్‌వైజర్ సునీత అన్నారు. మంగళవారం రాయవరంలో చిరు ధాన్యాలపై తల్లులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సూపర్‌వైజర్ మాట్లాడుతూ మనిషి జీవనశైలి ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందన్నారు. అనారోగ్యం బారినపడి మందులు వేసుకోవడానికి బదులుగా చిరు ధాన్యాలను ఆహారంగా తీసుకోవడంతో తల్లి, బిడ్డలకు పోషకాలు లభించడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు. తల్లులకు చిరు ధాన్యాలతో చేసిన పదార్థాలను అందజేశారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ సరోజిని, అంగన్‌వాడీ కార్యకర్తలు, పలువురు తల్లులు పాల్గొన్నారు.

### 24 గంటల్లోనే రైతులకు

# ధాన్యం డబ్బులు జమ

- ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లాలో పక్కాగా భూముల రీ సర్వే ప్రక్రియ చేపడుతున్నాం
- నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆనంద్





**నెల్లూరు,మార్చి 5,(నవభూమి)::** ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించిన రైతులకు మద్దతు ధర కల్పించి 24గంటల్లోనే ధాన్యం డబ్బులు జమ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆనంద్ తెలిపారు. బుధవారం మనుబోలు మండలం పిడూరు, మనుబోలులో జిల్లా కలెక్టర్ పర్యటించారు. తొలుత పిడూరు గ్రామంలో నిర్వహిస్తున్న భూముల రీ సర్వే ప్రక్రియను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు.రీ సర్వే పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.రైతులతో ముఖాముఖిగా మాట్లాడుతూ రీ సర్వే సమాచారం మీకు అధికారులు చెప్పారా... మీ సమక్షంలో భూమికి కొలతలు వేసి హద్దులు చూపించారా... ఏమైనా అభ్యంతరాలు ఉన్నాయా.. అని అడిగి తెలుసుకున్నారు. రైతులందరూ కూడా రీసర్వే పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం మనుబోలు తాసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ తనిఖీ చేసి రీ సర్వే దరఖాస్తులను పరిశీలించారు. అనంతరం మనుబోలు రైతు సేవా కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి, తేమ శాతాన్ని ఎలా నిర్ధారిస్తారో స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ రైతులందరూ కూడా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకుని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు ధాన్యం విక్రయించి,సకాలంలో డబ్బులు పొందాలని సూచించారు.రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రైస్ మిల్లర్లతో కూడా మాట్లాడినట్లు చెప్పారు.రైతులందరూ ధాన్యం ధర నష్టపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని మరోసారి సూచించారు.ఈ విషయంపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.జిల్లా వ్యాప్తంగా 298 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి జాయింట్ కలెక్టర్ నిరంతరం వీటిని పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. దళారులకు తక్కువ ధరకు ధాన్యం అమ్ముకోకుండా కొనుగోలు కేంద్రాల్లోనే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు విక్రయించుకోవాలని అన్నదాతలకు పిలుపునిచ్చారు. అలాగే జిల్లాలో 33 గ్రామాల్లో భూముల రీసర్వే చేపడుతున్నామని,పక్కాగా రైతుల భూములకు హద్దులు నిర్ధారించేందుకు రెవెన్యూ బృందాలు గ్రామాల్లో పనిచేస్తున్నాయని చెప్పారు. రీసర్వే సమస్యలను కూడా వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.కలెక్టర్ వెంట మనుబోలు తాసిల్దార్ సుబ్బయ్య,ఏవో జహీర్,ఆర్ ఐ శ్రీకాంత్,వీఆర్ఓ శ్రీనివాసులు, సర్వేయర్ సోనియా,డిటి మంజుల,తదితరులు ఉన్నారు.

### అమరావతిలో మంత్రులను

# కలిసిన ఎమ్మెల్యే దగ్గుపాటి

- నడిమి వంక, మరువ ప్రొటెక్షన్ వాల్‌కి నిధులివ్వండి
- జలనవరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు దగ్గుపాటి విజ్ఞప్తి
- ఎమ్మెల్యే విజ్ఞప్తులపై సానుకూలంగా స్పందించిన మంత్రులు





**అనంత పురం మార్చి 05 నవ భూమి** అనంత పురం నియోజకవర్గంలో సమస్యలపై రాష్ట్ర మంత్రులను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కలిశారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో అమరావతిలో ఉన్న ఆయన జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ని కలిశారు. నగరంలో గత కొన్నేళ్లుగా సమస్యగా మారిన నడిమి వంక ప్రొటెక్షన్ వాల్ నిర్మాణం నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అనంతపురం నగరంతో పాటు రాప్తాడు నియోజకవర్గంలో భారీ వర్షాలు కురిసిన సమయంలో మరువ వంక, నడిమి వంకలకు పెద్ద ఎత్తున నీరు వస్తోందన్నారు. దీని వలన వరదనీరు కాలనీల్లోకి చొచ్చుకెళ్లి చాలా ఇళ్లు నీట మునుగుతున్నాయన్నారు. ఇప్పటికే ఇలాంటి పరిస్థితి ఇటీవల రెండు సార్లు జరిగిందన్నారు. అందుకే ఈరెండు కాల్వల చుట్టూ ప్రొటెక్షన్ వాల్ నిర్మించాలన్నారు. ఇందుకోసం మొత్తం 88కోట్ల రూపాయల వరకు రక్షణ గోడనిర్మాణానికి అవసరం అవుతుందన్నారు. ఈ మొత్తాన్ని మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి నిమ్మల రామానాయుడు సానుకూలంగా స్పందించారు. విధులు వెంటనే వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యల గురించి బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కలిశారు. అనంతపురము జిల్లా కేంద్రంకు జిల్లాలోని చాలా ప్రాంతాల వారు విద్యను అభ్యసించడానికి ఎక్కువ మంది పేద మధ్యతరగతి, వెనుకబడిన వర్గాలకు సంబంధించిన విద్యార్థులు వస్తున్నారన్నారు. వీరిలో ఎక్కువ మంది హాస్టల్లో ఉండి విద్యను అభ్యసిస్తున్నట్లు వివరించారు. అయితే గిల్డ్ ఆఫ్ సర్వీస్ స్కూల్లో ఆవరణములో బీసీ, ఎస్సీ, ఎస్టీ హాస్టల్స్ మూడు ఉన్నాయని అయితే అక్కడ భవనాలు పురాతనమైనవి కావడంతో వర్షాకాలం ప్రారంభం కాగానే వర్షపునీరు రావడం, పై పెచ్చులు ఊడిపోవడం వంటి సమస్యలు ఉన్నట్లు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థులు సంఖ్యను దృష్టిలో ఉంచుకొని అదనపు భవనాలు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా 7 నెలల నుంచి మెస్,కాస్మోటిక్ చార్జీలు పెండింగ్ లో ఉండటం వలన వలన విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా పోస్ట్ మెట్రిక్ 2 కోట్ల 3 లక్షల రూపాయలు, ప్రీ మెట్రిక్ కోటి 11 వేల రూపాయలు పెండింగ్ లో ఉన్నాయని.. వెంటనే వాటిని మంజూరు చేసి విద్యార్థులు ఇబ్బంది పడకుండా చూడాలన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి చెప్పిన అంశాలను పరిగణలోకి తీసుకుంటామని.. వసతి గృహాల సమస్యల పరిష్కారం కోసం వెంటనే చర్యలు తీసుకుంటామని మంత్రి సవిత అన్నారు. పెండింగ్లో ఉన్న మెస్ కాస్మోటిక్ చార్జీలు త్వరలోనే విడుదలవుతాయని మంత్రి అన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడానికి చర్యలు

- రాష్ట్ర మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి

**బాపట్ల – నవభూమి:** రాష్ట్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించ డానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి కలెక్టర్లను ఆదేశించారు. బుధవారం అమరావతి సచివాల యం నుండి రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించడానికి తీసుకోవలసిన చర్యల పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పెద్ద ఎత్తున నిర్వహించాలని కలెక్టర్లు ను ఆదేశించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జరిగే ఉత్సవాలలో అన్ని ప్రభుత్వ శాఖల సహకారంతో మహిళలకు సంక్షేమ పథకాలు అందజేయా లని ఆమె చెప్పారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు స్థానిక శాసనసభ్యులను, పార్లమెంట్ సభ్యులను, ప్రజా ప్రతినిధులను అందరిని ఆహ్వానించా లని చెప్పారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రతి నియోజకవర్గంలో ఒక కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆశించారు. మహిళలకు శిక్షణ అనంతరం కుట్టు మిషన్లు పంపిణీ చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులకు సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకు బ్యాంకు లింకేజీ రుణాలు మంజూరు చేసి మంజూరు పత్రాలను పంపిణీ చేయాలని ఆమె చెప్పారు. బాపట్ల జిల్లా నుండి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి, జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ పద్మజ, సర్వశిక్షఅభియాన్ అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## నీరుగారిన తొట్ల లక్ష్యం



**కంభం, – నవభూమి:** గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో మూగజీవాల దాహార్తి తీర్చేందుకు లక్షల రూపాయలు ఖర్చు చేసి వాటర్‌షెడ్లు, నీటితొట్లు నిర్మించారు. దీంతో వేసవిలో మూగజీవాల దాహార్తి తీరింది. తరువాత వైసీపీ అధికారంలోకి వచ్చింది. ఆ తరువాత నీటితొట్లను పట్టించుకోక పోవడం తో అనేక తొట్లు శిథిలావస్థకు చేరాయి. మరి కొన్ని దట్టంగా పెరిగిన చిల్లచెట్ల మధ్య మరుగున పడిపోయాయి. దీంతో లక్షలాధి రూపాయల ప్రజాధనం వృథా అయింది. మూగజీవాల కోసం నిర్మించిన తొట్లు వినియోగానికి దూరంగా ఉన్నాయి.ప్రస్తుతం ఏ ఒక్క తొట్టిలో కూడా నీరు నింపే దాఖలాలు లేవు. ఈ ఏడాది ఫిబ్రవరి నెల నుంచే ఉష్ణోగ్రతలు అధికమయ్యాయి. మార్చి, ఏప్రిల్, మే నెలల్లో నిప్పులు చెరిగే ఎండలు ఉంటాయని వాతావరణశాఖ అధికారులు ఇప్పటికే హెచ్చరికలు జారీ చేశారు. ఎండలు రోజురోజుకు పెరిగే కొద్ది కుంటలు, చెరువులు ఎండిపోయి బోర్లు అడుగంటే ప్రమాదం ఉంది. ఈ పరిస్థితుల్లో మూగజీవాల దాహం తీరేదెలా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. అప్పటి టీడీపీ హయాంలో నిర్మించిన నీటితొట్లు వైసీపీ ప్రభుత్వ హయాంలో శిథిలావస్థకు చేరాయి. దీంతో వేసవిలో మేతకు వెళ్లేమూగజీవాలకు నీరు దొరికే మార్గం కనిపించడం లేదు. కంభం, బేస్తవారపేట, అర్ధవీడు మండలా ల్లోని అన్ని పంచాయతీలలో, గ్రామాలలో 800కు పైగా పశువుల నీటితొట్లు నిర్మించినా అవి శిథిలం కావడంతో నీటిని నిలువ చేసే మార్గం లేకుండా పోయింది. ఈ వేసవిలో నీటి తోట్లు లేకపోతే మూగజీవాలు విలవిలలాడతాయని పశుపోషకులు వాపోతున్నారు.

## ప్రసవాలన్నీ ప్రభుత్వ వైద్యశాలల్లోనే జరగాలి



**అద్దంకిటౌన్; – నవభూమి:** ప్రజలకు ప్ర?భుత్వ పథకాలు, ప్రోత్సాహకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి ప్రతి ప్రసవం ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరిగేలా చూడాలని డీఎంహెచ్‌వో డాక్టర్ ఎస్.విజయమ్మ అన్నారు. మంగళవారం అద్దంకిలోని గాజులపాలెం యూపీహెచ్‌సీని ఆమె సందర్శించారు. ప్రస్తుతం జరుగుతున్న సీడీ అండ్ ఎస్‌సీడీ 3.0 సర్వేని పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యశాలలో జరుగుతున్న ఆశా డే కార్యక్రమంలో ఆమె పాల్గొన్ని ఏఎన్‌ఎంలు, ఆశాలకు పలు సూచనలు చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం అర్హులైన గర్భిణిలు, బాలింతలు, చిన్నారులకు ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలన్నారు. పౌష్టికాహారం వలన తల్లికి, బిడ్డకు జరిగే ప్రయోజనాలను తల్లులకు వివరించాలన్నారు. గర్భిణులు ప్రసవాలకు ప్రైవేట్ వైద్యశాలలకు వెళ్ల కుండా ప్రభుత్వ వెద్యశాలలో ఉండే సదుపాయాలు, సవతులు, పథకాల గురించి తెలియజేసి ప్రభుత్వ వైద్యశాలలో ప్రసవాలు జరిగేలా చూడాలన్నారు. ఎ క్కువ శాతం సాధారణ కాన్పులు అయ్యేలా చూడాలన్నారు. ప్రతి నెలా ఆయా వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. సీజనల్‌గా వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. డి వార్మింగ్ డే కార్యక్రమం సక్రమంగా జరగలేదని ప్రభుత్వానికి నివేదిక వెళ్లిందని, ఆ కార్యక్రమంపై రాష్ట్రం నుంచి పది బృందాలు విచారణ చేపట్టే అ వకాశం ఉందని, ఎక్కడా కార్యక్రమం సక్రమంగా జరగకపోయినా వెంటనే తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీఈఎంవో మరియమ్మ, గాజులపాలెం, కాకానిపాలెం యూపీహెచ్‌సీ వైద్యాధికారులు డాక్టర్ గొట్టిపాటి జయసింహ, డాక్టర్ ఎం.హేమమాధురి, ఎంపీహెచ్‌ఈవో నాగేశ్వరరావు, సూపర్‌వైజర్ వీ వెంకాయమ్మ, ఏఎన్‌ఎంలు, ఆ శా కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల భాగస్వామ్యంతోనే పరిసరాల పరిశుభ్రత సాధ్యం

**తాళ్లూరు – నవభూమి:** ప్రజల భాగస్వామంతోనే గ్రామాల్లో పరిశుభ్రత సాధ్యమని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ప్రతిఒక్కరూ మన ఊరు–మన గ్రామంను శుభ్రం చేసుకుందాం అనే చైతన్యంతో ముందుకు సాగాలన్నారు. స్వచ్ఛ కార్పొరేషన్ ద్వారా బొద్దికూరపాడు, నాగంబొట్లపాలెం, లక్కవరం, శివరాంపురం గ్రామపంచాయతీలకు చెత్త తరలింపు నిమిత్తం నాలుగు ట్రాక్టర్లు మంజూ రయ్యారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాల యం వద్ద ఆయా గ్రామ పంచాయతీలకు వీటిని డాక్టర్ లక్ష్మి పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎంపీడీవో హనుమంతరావు అధ్యక్షతన జరిగిన సభలో ఆమె మట్లాడా రు. అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా కూటమి ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్నదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, రాష్ట్రమంత్రి నారా లోకేష్ ఆలోచనలతో రాష్ట్రం స్వచ్ఛతగా వుండాలన్న తలంపుతో స్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛ దివాస్ కార్యక్రమం చేపట్టినట్టు చెప్పారు. ప్రతి గ్రామాన్ని శుభ్రంగా ఉంచేందుకు స్వచ్ఛ కార్పొరేషన్ ద్వారా గ్రా మాల్లోని చెత్తను చెత్తసంపద తయారీకేంద్రాలకు తర లించేందుకు ట్రాక్టర్లు అందజేస్తున్నట్టు చెప్పారు. ఈ వాహనాలను సద్వినియోగం చేసుకుని ప్రతి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు.



నవభూమి
www.navabhoomi.in
9 | హైదరాబాద్ | గురువారం | 06 మార్చి 2025

# బాబుకు విపక్ష హెూదా నేనే ఇచ్చా..జగన్



**అమరావతి, మార్చి5 నవభూమి:** అసెంబ్లీలో ప్రతిపక్ష హెూదాపై మాజీ సీఎం జగన్ పొంతనలేని మాటలు మాట్లాడారు. ఇంతమంది ఉంటేనే ప్రతిపక్ష నేతగా గుర్తించాలనే రూల్ ఎక్కడా లేదన్న ఆయన.. పది మంది ఎమ్మెల్యేలను లాక్కోకుండా చంద్రబాబుకు 2019లో తానే ప్రతిపక్షనేత హెూదా ఇచ్చానంటూ విరుద్ధ వ్యాఖ్య లు చేశారు. బుధవారం తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఎంపిక చేసుకున్న మీడియా ప్రతినిధులతో జగన్ మాట్లాడారు. అసెంబ్లీలో ప్రతిపక్ష నేత హెూదా కోసం చాలాకాలంగా ఆయన పట్టుబడుతుండగా, ఆ హెూదా తాము ఇచ్చేది కాదనీ, ప్రజలు మాత్రమే ఇవ్వాలని అధికార పక్షం చెబుతూవస్తోంది. అయినా..అదే అంశంపై జగన్ 2 గంటలకుపైగా మాట్లాడారు. "అందరూ గుర్తు పెట్టుకోవాల్సిందేమిటంటే, టీడీపీ నుంచి పదిమంది ఎమ్మెల్యేలను లాక్కోకుండా ఆనాడు చంద్రబాబుకు ప్రతిపక్ష హెూదా నేనే ఇచ్చాను. టీడీపీ సభ్యుల్లో ఐదుగురు అధికార పక్షంలో చేరేందుకు ముందుకొచ్చారు. మా వాళ్లయితే లాగేద్దాం అన్నారు. కానీ, నేను ఒప్పుకోలేదు. చంద్రబాబుకూ, నాకూ తేడా ఇదీ" అని జగన్ వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష హెూదా ఇవ్వడానికీ, ఇవ్వకపోడానికీ నిర్దిష్టంగా ఎలాంటి నిబంధనలూ లేవన్నారు. గతంలో 77సీట్లు గెలిచిన ఆప్, మూడు సీట్లు గెలుచుకున్న బీజేపీకి ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష హెూదా ఇచ్చిందన్నారు. "ప్రతిపక్ష హెూదా లేకపోతే సభలో ఐదు నిమిషాలు మాట్లాడిచ్చి మైక్ కట్ చేస్తారు. సభా వేదికగా ప్రజాసమస్యలపై గళమెత్తడం సాధ్యం కాదు. అందుకే మీడియాలో స్పందిస్తున్నాను.

## ఆకలితో ఉన్న వారికి ఆకలి తీరుద్దాం





**బాపట్ల - నవభూమి :** అక్షయ హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో జరుగుతున్న కరణం ప్రసాద్ గారి పుట్టినరోజు సందర్భంగా, అన్నదానం చెయ్యటం జరిగింది.... నిరాశ్రయులకు "అక్షయ హెల్పింగ్ హ్యాండ్స్" ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారులి ఈ కార్యక్రమంలో అక్షయ హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజర్ కామిశెట్టి సాయిబాబు , యం.సురేష్ , రమేష్ , శివపార్వతి . తదితరులు పాల్గొన్నారు.

## పోసానికి ఆదోని కోర్టు రిమాండ్



**కర్నూలు-నవభూమి:** సినీ నటుడు పోసాని కృష్ణమురళికి ఆదోని కోర్టు 14 రోజులు జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను ఆయన అసభ్య పదజాలంతో దూషించారని ఆదోని జనసేన నాయకుడు మలిశెట్టి రేణువర్మ పోలీసులకు గతంలో ఫిర్యాదు చేశారు. దీంతో ఆదోని మూడో పట్టణ పోలీసులు పీటీ వారెంట్‌పై పోసానిని గుంటూరు జైలు నుంచి మంగళవారం తీసుకొచ్చారు. అర్ధరాత్రి దాటాక కర్నూలు వీఆర్ కాలనీలో నివాసముంటున్న ఆదోని జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ ఇన్‌చార్జి మేజిస్ట్రేట్ అపర్ణ ఎదుట హాజరుపరిచారు. న్యాయాధికారి ఆయనకు జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. తనను ఆదోని జైలులో కాకుండా కర్నూలు జిల్లా జైలులో ఉంచాలని పోసాని కోరగా.. ఆయన విజ్ఞప్తి మేరకు కర్నూలు జిల్లా జైలుకు పంపుతూ మేజిస్ట్రేట్ ఆదేశాలు జారీచేశారు. దీంతో ఆయన్ను కర్నూలు శివారులోని పంచలింగాలలో ఉన్న జిల్లా కారాగారానికి తరలించారు. కాగా.. మరో కేసులో ఆయన దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్‌పై పల్నాడు జిల్లా నరసరావుపేట మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో గురువారం విచారణ జరగనుంది. నరసరావుపేట రెండో పట్టణ పోలీసులు పీటీ వారెంట్‌పై అన్నమయ్య జిల్లా రాజంపేట నుంచి తీసుకొచ్చి స్థానిక కోర్టులో హాజరుపరచి రిమాండ్‌కు పంపిన విషయం విదితమే. ఇంకోవైపు.. పోసానిపై విజయవాడలో బుధవారం పీటీ వారెంట్లు దాఖలయ్యాయి. చంద్రబాబు, లోకేశ్, పవన్ కల్యాణ్‌పై ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేశారంటూ సూర్యారావుపేట, భవానీపురం పోలీసు స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి.

## పోలవరంపై మాట్లాడే నైతికత వైసీపీకి లేదు: షర్మిల




**అమరావతి, మార్చి 5 నవభూమి:** 'పోలవరంపై మాట్లాడే నైతికత వైసీపీకి లేదు. పోలవరం పేరు వింటేవైఎస్ఆర్ గుర్తుకు వచ్చే వారికి... ఐదేళ్లు అధికారం ఇస్తే గాడిదలు కాశారా? ఆయన జీవిత ఆశయం పోలవరం అని వారికి తెలియదా?' అని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. బుధవారం ఆమె ఎక్స్ వేదికగా స్పందించారు. 'జగన్... అధికారంలో ఉండగా తట్టెడు మట్టి అయినా తీశారా? ప్రాజెక్టు ఎత్తు 45.72 మీటర్ల నుంచి 41.15 మీటర్లకు కుదించే ప్రతిపాదనకు ఒప్పుకున్నది మీరు కాదా? నాడు ప్రధానికి రాసిన లేఖలోనూ 41.15 మీటర్ల మేరకు నిధులు విడుదల చేయాలని అడగలేదా? పోలవరం ప్రాజెక్టును నిర్వీర్యం చేసే కుట్రలో చంద్రబాబు భాగస్వామి అయితే, కర్త, కర్మ, క్రియ జగన్మోహన్‌రెడ్డే' అని షర్మిల మండిపడ్డారు.

### ఆధార్ కార్డుల నవీకరణ ప్రక్రియ

# సమర్ధంగా నిర్వహించాలి









**బాపట్ల - నవభూమి :** ఆధార్ కార్డుల నవీకరణ ప్రక్రియ బాపట్ల జిల్లాలో సమర్ధంగా నిర్వహించాలని అధికారులను జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. ఆధార్ కార్డుల నమోదు, నవీకరణ ప్రక్రియపై జిల్లాస్థాయి కమిటీ సమావేశం బుధవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్ లో జరిగింది. ఆధార్ కార్డుల నవీకరణ పెండింగ్ ప్రక్రియపై అధికారులు దృష్టి సారించాలని కలెక్టర్ చెప్పారు. 2011 జన గణన ఆధారంగా జిల్లాలో 17,06,858 మంది జనాభా ఉండగా, ఆధార్ కార్డులు పొందిన వారు 19, 68, 074 మంది ఉన్నారన్నారు. పుట్టిన తేది ధ్రువీకరణ పత్రాలు లేనివి 29,022 పెండింగ్ లో ఉన్నాయన్నారు. ఆధార్ కార్డుల నమోదులో బాపట్ల జిల్లా ద్వితీయ స్థానంలో నిలిచిందన్నారు. బాపట్లకు 23 ఆధార్ కేంద్రాలు నూతనంగా మంజూరయ్యాయని కలెక్టర్ తెలిపారు. వెంటనే అమల్లోకి వస్తాయన్నారు. ఐదేళ్లు దాటిన చిన్నారులు, 15 సంవత్సరాలు దాటిన యువత విధిగా ఆధార్ కార్డుల నవీకరణ చేయించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం బాపట్ల జిల్లాలో 58,260 మంది ఐదేళ్ల లోపు చిన్నారులు ఆధార్ నవీకరణ తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. సమీపంలోని సచివాలయాలకు వెళ్లి చిన్నారుల ఆధార్ కార్డుల నవీకరణ చేపించాలన్నారు. 15 ఏళ్లు దాటిన యువతీ, యువకులు జిల్లాలో 91 వేల 525 మంది ఉన్నారన్నారు. వీరందరికీ ఆయా కళాశాలలోనే ఆధార్ నవీకరణకు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు. నవీకరణ ప్రక్రియపై ప్రజలకు తక్షణమే అవగాహన కల్పించాలని అధికారులను ఆయన ఆదేశించారు. తప్పనిసరిగా ఆధార్ నవీకరణ చేపించుకోవాల్సిన వారు జిల్లాలో 1,49,785 మంది ఉన్నారని ఆయన స్పష్టం చేశారు.ఆధార్ నవీకరణ ప్రక్రియ తక్షణమే ప్రారంభించాలని కలెక్టర్ తెలిపారు. సచివాలయాలలోని సిబ్బందికి ప్రత్యేక శిక్షణలు ఇవ్వాలన్నారు. ఆధార్ నమోదు కొరకు పుట్టిన తేది ధ్రువీకరణ పత్రాలు నకిలీవి వస్తున్నాయని, వాటిని తక్షణమే నియంత్రించాలన్నారు. అలాగే ఎస్ ఎస్ సి మార్కుల ఆధారంగా పుట్టిన తేది మార్పు కోరుతూ ఒకే వ్యక్తి రెండు ధ్రువీకరణ పత్రాలతో నమోదు చేయించుకుంటున్న విషయాలపై ఆయన చర్చించారు. నివాస ధ్రువీకరణ పత్రాలు ఆన్ లైన్ లోనే జారీ చేయాల్సి ఉందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి లేదా ఏ ఆసుపత్రిలో శిశు జన్మించినప్పటికీ తక్షణమే ఆ శిశువు ఆధార్ నమోదు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అపార్ ఐడి నమోదులో పెండింగ్ ఉండరాదని ఆదేశించారు. ఎస్టీలందరికీ ఆధార్ కార్డులు ఇప్పించాలని నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్ లో సాంకేతిక సమస్యలు వచ్చాయని తెలిపారు. ఎస్టీలకు ఆధార్ నమోదు కాగా కార్డులు రాకపోవడంపై ఆరా తీశారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ఇప్పటివరకు బాపట్ల జిల్లాలో 162 ఆధార్ నమోదు కేంద్రాలు ఉన్నాయని చెప్పారు. అన్నింటిలో ఆధార్ నమోదు కిట్లు ఉన్నాయన్నారు. 74 కేంద్రాలు సచివాలయాల పరిధిలోనే ఉండగా, 12 బ్యాంకుల పరిధిలో, సి ఎస్ సి పరిధిలో మరో 12, తపాల శాఖలో 3, బిఎస్ఎన్ఎల్ పరిధిలో 3, మిగిలినవి వైద్యశాఖ అనుబంధంగా పనిచేస్తున్నాయని వివరించారు. గడిచిన 30 రోజులలో జిల్లా పరిధిలో 34,265 ఆధార్ కార్డుల నమోదు ప్రక్రియ జరిగినట్లు తెలిపారు. వేమూరు, చుండూరు, యద్దనపూడి మండలాలలో నిర్వహించే ఆధార్ కేంద్రాలలో సిబ్బందిని నియమించాలని కలెక్టర్ చెప్పారు. ఆధార్ నవీకరణ ప్రక్రియలో ఎలాంటి సమస్యలు రాకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పి విఠలేశ్వర్, జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఉదయ్ సంస్థ అసిస్టెంట్ మేనేజర్ కె దామోదర్, జి ఎస్ డబ్ల్యూ ఎస్ ఇంచార్జ్ విజయలక్ష్మి, ఆధార్ జిల్లా కోఆర్డినేటర్ అశోక్ బాబు, సచివాలయాల కోఆర్డినేటర్ యశ్వంత్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అప్కాస్ విధానం కొనసాగించాలి

◆ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్







**బాపట్ల - నవభూమి :** అప్కాస్ విధానం కొనసాగించాలంటూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు.ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ రాష్ట్ర నాయకుల పిలుపుమేరకు బాపట్ల జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ సంయుక్తంగా కలెక్టరేట్ వద్ద కలెక్టర్‌ను కలిసి అర్జీ ఇచ్చేందుకు వెళు తుండగా పోలీసులు అడ్డుకొని అనుమతించకపోవడంతో కలక్టరేట్ వెళ్ళు దారిలో బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్ మాట్లాడుతూ అప్కాస్ రద్దు నిర్ణయం వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వంలో పారిశుద్ధ కార్మికులకు మేలు జరుగు అంశాలను అమలు చేశారని వాటినే కొనసాగించాలన్నారు. జగన్‌పై కోపం జగన్ మీద చూపించాలని కానీ వెట్టిచాకిరి చేసే మా మీద ఎందుకు అంటూ ప్రశ్నించారు. పేర్లు మార్చి మా ప్రయోజనాలు ఇవ్వాలని కార్మికులు కోరుతున్నారన్నారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోటి దాసు మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 40 వేలమంది అప్కాస్ కార్మికులుగా పనిచేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అప్కాస్ ను తొలగించాలని ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. 2014 సంవత్సరంలో టీడిపి ప్రభుత్వమే 279 అనే జీవోని పెట్టి జీతాలు సక్రమంగా ఇవ్వకపోగా అనేక వేల రూపాయల పిఎఫ్‌ను చెల్లించకపోవడం వలన రాష్ట్రంలో కార్మికులు చాలా ఇబ్బందులు గురయ్యారన్నారు. నేటి వరకు కూడా 279 జీవో తాలూకా బకాయిలు చెల్లించలేదన్నారు. అబ్కాస్ ఉండుటవలన కార్మికులకు సక్రమంగా జీతాలు చెల్లించడం జరుగుతున్నదన్నారు. ప్రభుత్వంపై విషయంలోను పరిశీలన చేసి పేద ప్రజల ఉద్యోగ రక్షణను దృష్టిలో పెట్టుకుని అప్కాస్ పేరు మార్చి ఇంకొక పేరుతోన్కైనా ఇదే విధానం కొనసాగించవలసిందిగా కోరారు. సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ మాట్లాడుతూ నిత్యం పనిచేసే కార్మికులపై ప్రభుత్వం కక్ష సాధించటం సరైన విధానం కాదన్నారు. అప్కాస్ విధానం రద్దు చేసే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా రెవిన్యూ అధికారి గంగాధర్‌గౌడ్ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డి. సుబ్బారావు, కార్యదర్శి డొక్కా మాల్యాద్రి, చీరాల అధ్యక్షులు డి. నాగేశ్వరరావు, సెక్రటరీ పి. కామాక్షి, సత్యవతి, వెంకటలక్ష్మి, ఈశ్వరమ్మ, కుమారి, దుర్గ, విజయలక్ష్మి, బాబురావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# 'ఢిల్లీ'ని మించి జగన్ అవినీతి

- జగన్ అవినీతితో పోల్చితే ఢిల్లీ లిక్కర్ స్కామ్ చిన్నదే
- జగన్, కేజ్రీ ప్రయోగాలు విఫలం
- జనాభా పెరుగుదల రాజకీయ సమస్య కాదు
- ఏపీ ప్రజలు పూర్తిగా మా వైపే.. పట్టభద్రుల ఫలితాలే నిదర్శనం.. ఢిల్లీలో సీఎం చంద్రబాబు



**న్యూఢిల్లీ-నవభూమి:**"మద్యనిషేధం పేరిట నిరంతరం మద్యం ధరలను అప్పట్లో పెంచుతూ పోయారు. ధరలు పెంచితే తాగడం తగ్గుతుందంటూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు. జాతీయ, అంతర్జాతీయ బ్రాండ్లను కాకుండా జే బ్రాండ్ల పేరిట లోకల్ సరుకును అమ్మారు. ఎక్సైజ్ ఆదాయాన్ని 25 సంవత్సరాల వరకు జగన్ తాకట్టు పెట్టారు. ప్రతి రోజూ బటన్ నొక్కడం తప్ప ఏనాడూ సంపద సృష్టించిన పాపాన పోలేదు"- ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

ఏపీలో మద్యం అమ్మకాల పేరిట జరిగిన భారీ కుంభకోణం ముందు ఢిల్లీ స్కామ్ చాలా చిన్నదని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. భూఆక్రమణలు, గంజాయి, మాదక ద్రవ్యాలు, అమ్మాయిల అక్రమ సరఫరా వంటి హేయమైన నేరాలకు గత ప్రభుత్వంలో పాల్పడినవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇందుకోసం రూపొందించిన రెండు బిల్లులకు ఆమోదం తెలపాలని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్‌షాను కోరినట్టు చంద్రబాబు తెలిపారు. ఆయన బుధవారం ఢిల్లీలో విలేకరులతో మాట్లాడారు. ఏపీ ప్రజలు పూర్తిగా కూటమి వైపే ఉన్నారని చెప్పారు. 'పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు బ్యాంకు 60 నుంచి 67.5 శాతానికి పెరిగింది. సంపదను సృష్టించడం, అభివృద్ధి చేయడం, సంక్షేమం, సాధికారికత అనేవి నిరంతర ప్రక్రియ. సంపద పెంచకపోతే ఎలా పంచగలం? అప్పులతో ఆర్థిక సుస్థిరత సా??ధించలేం. ఏపీలో నాడు జగన్ ప్రభుత్వం, ఢిల్లీలో నిన్నటిదాకా కేజ్రీవాల్ ప్రభుత్వం చేసిన ప్రయోగాలు విఫలమయ్యాయి. దీనినుంచి నేతలు గుణపాఠాలు నేర్చుకోవాలి. గ్రీన్ ఎనర్జీ రంగంలో పెట్టుబడులకు భారీ అవకాశాలు ఉన్నాయి.

ఎగుమతులు చేసేందుకు అద్భుతమైన పోర్టులు ఉన్నాయి. పరిశ్రమలకు, పెట్టుబడులకు మా రాష్ట్రం స్థావరంగా మారుతోంది. దాదాపు రూ. 6.5 లక్షల కోట్ల పెట్టుబడులు ఇప్పటివరకు ఏపీకి వచ్చాయి' అని తెలిపారు.

### పరిజ్ఞానం వేరు...భాష వేరు

జనాభా తగ్గినంతమాత్రాన రాష్ట్రాలకు నష్టం వస్తుందనేది ఊహాగానం మాత్రమేనని సీఎం అన్నారు. 'డీలిమిటేషన్ నిరంతర ప్రక్రియ. మహిళలకు రిజర్వేషన్ కల్పించాల్సి ఉంది. ఈవిషయంపై సమయం వచ్చినప్పుడు మాట్లాడతాను. ప్రస్తుతం జనాభా నియంత్రణ కన్నా జనాభా నిర్వహణపై దృష్టి కేంద్రీకరించడం అవసరం. జనాభా రాజకీయ సమస్య కానే కాదు. మాతృభాషను ప్రోత్సహించాల్సిందే. ఇంగ్లీష్ జీవనోపాధికి మాత్రమే ఉపయోగపడే భాష. గత ప్రభుత్వం అనాలోచితంగా ఇంగ్లీష్ విద్యను ప్రోత్సహించింది. నిజానికి పరిజ్ఞానం వేరు...భాష వేరు. భాష కమ్యూనికేషన్‌కు సాధనం మాత్రమే. నేను ప్రతి యూనివర్సిటీలో 5 నుంచి 10 భాషలను నేర్చుకునే విధంగా ప్రోత్సహిస్తున్నాను. అంతర్జాతీయ భాషలు నేర్చుకుని ఉపాధి కోసం ఉపయోగించుకోవచ్చు. హిందీ ప్రజల మధ్య సంబంధాలు పెరిగేందుకు దోహదం చేస్తుంది' అని తెలిపారు.

### భావనారాయణస్వామి సన్నిధిలో మీనాక్షి చౌదరి

**సర్పవరం-నవభూమి:** పురాతన పుణ్యక్షేత్రమైన కాకినాడ జిల్లా సర్పవరంలో శ్రీరాజ్యలక్ష్మి సమేత భావనారాయణస్వామిని బుధవారం సినీ నటి మీనాక్షి చౌదరి దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. స్వామివారి చరి త్ర, ఆలయ విశిష్టతపై పండితులు వివరించారు. స్వామివారి దర్శనం అనంతరం భావనారాయణస్వామి చిత్రపటం, ప్రసాదాన్ని అందించారు. భావనారాయణస్వామి విశిష్టతను తెలుసుకుని స్వామివారిని దర్శించుకునేందుకు విచ్చేసినట్టు మీనాక్షి తెలిపారు.

# పర్యాటక ప్రాంతంగా బాపట్ల జిల్లా అభివృద్ధి







**బాపట్ల - నవ భూమి:** పర్యాటక ప్రాంతంగా బాపట్ల జిల్లాను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆ దిశగా కృషి చేయాలని పర్యాటక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ జిల్లా కలెక్టర్ కు సూచించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో పర్యాటకశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని తక్కువ సమయంలో మెరుగుపరుచుటకు, జిడిపి రేటును పెంచడానికి సులువైన మార్గంగా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పర్యాటక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ తెలిపారు. రాష్ట్రంలో మొత్తం 710 బీచ్లు ఉన్నాయని ఆయన తెలిపారు. పర్యాటక రంగంలో ప్రైవేటు వ్యక్తులు నుండి పెట్టుబడులు వస్తాయని ఆయన అన్నారు. పర్యాటక రంగంలో ఇతర రాష్ట్రాల నుండి దేశాల నుండి ప్రజలను ఆకట్టుకోవచ్చు అని ఆయన అన్నారు. ఆ దిశగా రాష్ట్ర ఆదాయం పెరుగుతుందన్నారు. దానికి సంబంధించి బీచ్ ల వద్ద మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. బీచ్ ల వద్ద రిసార్టు ఏర్పాటు చేయాలన్నారు. పర్యాటకులు జిల్లా యొక్క ప్రాముఖ్యతను తెలుసుకునే విధంగా వారిని ఆకట్టుకోవడానికి హెూర్డింగ్స్ ఏర్పాటు చేయాలన్నారు. చీరాలలో చేనేత చీరల తయారీ విధానం గురించి, జీడిపప్పు ప్రాసెసింగ్ గురించి, రొయ్యల ప్రాసెసింగ్ గురించి కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. వాటి గురించి వివరించడానికి శిక్షణ పొందిన వారిని నియమించాలని ఆయన అన్నారు.ఈనాడు పర్యాటకులు,యువకులు బీచ్లకు ఫోటోషూట్లు,రీల్స్ తయారు చేయడానికి ఎక్కువగా వస్తుంటారని ఆయన అన్నారు. వారి కొరకు బీచ్లలో బీచ్ స్పోర్ట్స్, హౌస్ బోటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. చీరాల చీరల గురించి ఒక కథనాన్ని తయారు చేయాలని ఆయన అన్నారు. పర్యాటకులను ఆకట్టుకునే విధంగా బీచ్ దగ్గర వివిధ రకాలైన భోజన స్టాల్స్ ను ఏర్పాటు చేయాలన్నారు. భోజనం చాలా రుచికరంగా ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రిసార్ట్ ల యొక్క నిర్వహణ బాగుండాలన్నారు. బీచ్ దగ్గర రోడ్లు,విద్యుత్ సౌకర్యం, మంచినీళ్లు, కాలువలు, మరుగుదొడ్లు, పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలన్నారు. పర్యాటకులు బీచ్లకు వచ్చి ఆహ్లాదకర వాతావరణంలో సంతోష దాయకంగా ఉండాలే తప్ప నిరాశకు గురి కాకూడదని ఆయన అన్నారు. ఆదిశగా బీచ్ ల అభివృద్ధికి తోడ్పడాలని ఆయన అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి మాట్లాడుతూ, బాపట్ల జిల్లాలో మొత్తం 6 బీచ్ లు ఉన్నాయని తెలిపారు. చీరాల ఓడరేవు, పాడు రంగాపురం, సూర్యలంక, విజయలక్ష్మి పురం, రామాపురం, పొట్టి సుబ్బయ్య పాలెం బీచ్ లు ఉన్నాయని ఆయన ముఖ్య కార్యదర్శి కి వివరించారు. అదేవిధంగా జిల్లాలో ఉన్నటువంటి ప్రముఖ దేవాలయాలు, బీచ్ దగ్గర చేపట్టే పనులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రత్యేక ముఖ్య కార్యదర్శి కి వివరించారు. వాటితోపాటు బాపట్ల లో 50 హెక్టార్లు, చీరాలలో 50 హెక్టార్ల లో ఏర్పాటు చేసిన నగరవరం గురించి వివరించారు.అనంతరం జిల్లాలో బీచ్ దగ్గర రిసాట్ల యజమానుల సమస్యల గురించి, చేపట్టవలసిన పనుల గురించి పర్యాటకశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ సుదీర్ఘంగా చర్చించారు. వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి, బీచ్ ల అభివృద్ధికి గురించి మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కు సూచించారు. రిసార్ట్ల యజమానులు వారి సమస్యల గురించి ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి వాటిని సాధించుటకు ఒక నోడల్ అధికారిని ఏర్పాటు చేసుకోవాలని, పర్యవేక్షించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ విఠలేశ్వర్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, రిసార్ట్ యజమాను తదితరులు పాల్గొన్నారు.